# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ | సోమవారం-22-సెప్టెంబర్-2025 | సంపుటి:3 | సంచిక:117 | పేజీలు:8 | వెల: రూ.5 | www.telanganamuchatlu.in






## రాష్ట్రం అంతా సౌభాగ్యంగా ఉండాలి

- బతుకమ్మ పండుగతో సుఖశాంతులు పెంపొందాలి
- మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి
- రాష్ట్రం సౌభాగ్యంతో నిండాలని ఆకాంక్ష
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- వేయి స్తంభాల దేవాలయంలో రాష్ట్ర స్థాయి బతుకమ్మ పండుగ ప్రారంభం


హనుమకొండ,సెప్టెంబర్21 తెలంగాణ ముచ్చట్లు):

రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజులపాటు జరిగే బతుకమ్మ పండుగ సుఖశాంతులు, సుభిక్షతను అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. ఆదివారం హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం వద్ద జరిగిన రాష్ట్ర స్థాయి బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో గౌరమ్మను పూజించే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల భక్తిశ్రద్ధలకు ప్రతీక అని తెలిపారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ పండుగలో మహిళల పూజలు ఫలప్రదమై రాష్ట్రం అంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కాళోజి కళాక్షేత్రంలో జరిగిన కాకతీయ నృత్య నాటకోత్సవాల్లో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించే నృత్య నాటకాన్ని ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క స్వయంగా బతుకమ్మ పాటలు పాడి ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో కలెక్టర్ స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇదే నా మరణ వాంగ్మూలం..

### మాజీ డీఎస్పీ నళిని బహిరంగ లేఖ



తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన డీఎస్పీ నళిని రాష్ట్ర ప్రజలకు రాసిన బహిరంగ లేఖ సంచలనంగా మారింది. 'మరణ వాంగ్మూలం' అంటూ ఫేస్‌బుక్‌లో ఆమె పోస్టు చేశారు. తన ఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా ఆందోళనకరంగా ఉందని, రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నానని లేఖలో పేర్కొన్నారు. " నా జీవితం ముగియబోతోంది. సాయం కోసం నేను సీఎంకు పెట్టిన దరఖాస్తు బుట్టదాఖలైంది. ఇప్పటి వరకు నన్ను ఏ నాయకుడూ సన్మానించలేదు. నేను చనిపోయాక రాజకీయ లబ్ధి కోసం నా పేరు వాడుకోవద్దు. ప్రధాని మోదీని కలవలేకపోయాను. నా మరణానంతరం నా లక్ష్య సాధన కోసం మోదీ ఏమైనా చేయాలి. నేను స్థాపించిన వేదామృతం ట్రస్టుకు సాయం చేయాలి. వచ్చే జన్మలో మోక్ష సాధన కోసం ప్రయత్నిస్తా." అని నళిని తన లేఖలో పేర్కొన్నారు.

## 100 ఎకరాలకు పైగా కబ్జా..

### గాజుల రామారంలో హైడ్రా కూల్చివేతలు



2లో

## 'ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపునకు మేం వ్యతిరేకం'



2లో




2లో

## జీఎస్టీ సంస్కరణలతో దేశాభివృద్ధి వేగవంతం - మోదీ

## అమ్మఒడి నా తెలంగాణ పుస్తకం ఆవిష్కరణ గ్రామీణ ప్రజలకు నిస్వార్థ సేవలో అంకితం

### గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ ఈటల రాజేందర్ ఆవిష్కరించారు



మేడ్చల్ మల్కాజ్గిరి, సెప్టెంబర్ 21 (తెలంగాణ ముచ్చట్లు):

స్వచంద సేవకుడు నాగేందర్, తెలంగాణలో తన అనుభవాలను ప్రేరణగా తీసుకుని రాసిన "అమ్మఒడి నా తెలంగాణ" పుస్తకాన్ని గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్, పైడి రాకేష్ రెడ్డి, కోవా లక్ష్మీ, పేరాల శేఖర్ రావు కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, నాగేందర్ గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలు, సమస్యలను అధ్యయనం చేయడానికి సంవత్సరాన్నరకాల పాటు తెలంగాణలోని అనేక గ్రామాలను పర్యటించినట్లు తెలిపారు. "నాగేందర్ ప్రజలతోపాటు ప్రభుత్వ అధికారుల సహకారంతో నిజమైన సమస్యలను అర్థం చేసుకొని పరిష్కారాలను సూచిస్తున్నారని ఇది సాక్ష్యం. ఒక నాయకుడిగా, పద్దెనిమిది సంవత్సరాలు విద్యార్థి నాయకత్వంలో, 25 సంవత్సరాలు రాజకీయ సర్వీసులో అనేక గ్రామాలు తిరిగి జ్ఞానం సంపాదించాను. సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా మాత్రమే సంపూర్ణ అవగాహన సాధ్యమవుతుంది" అని చెప్పారు. ఈటల రాజేందర్, నరేంద్ర మోడీ పాలసీలు ప్రజల అవసరాలను ముందుకు ఉంచి తీసుకుంటున్నట్లు, జీఎస్టీ వసూళ్లు 73,000 కోట్ల నుండి 2.5 లక్షల కోట్లకు పెరిగిన ఉదాహరణతో వివరించారు.

మిగతా 2లో..



## ఎల్లంపల్లి ప్రాజెక్టు 35 గేట్ల ఎత్తివేత

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి జలాశయం వద్ద వరద ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షా ల నేపథ్యంలో శ్రీరామ్ సాగర్ నుంచి 1.5 లక్షల క్యూసెక్కులు, నది పరివాహక ప్రాంతాల నుంచి 1,41,020 క్యూసెక్కుల వరద నీరు జలాశయంలోకి వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటిమట్టం పెరగడంతో అధికారులు 35 గేట్లను పైకి ఎత్తి 3,91,353 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు జలాశయం సమీప ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





## కాకతీయ నృత్య నాటకోత్సవాల
# ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య

**వేయి స్తంభాల ఆలయంలో బతుకమ్మ వేడుకల్లోనూ పాల్గొన్న ఎంపి**

**హన్మకొండ,సెప్టెంబర్21(తెలంగాణ ముచ్చట్లు):** హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన రెండు రోజుల కాకతీయ నృత్య నాటకోత్సవాలు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో నాట్యగురు, అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల పర్యవేక్షణలో చాకలి ఐలమ్మ కూచిపూడి రూపకం, ఓరుగల్లు చరిత్ర, కాకతీయ వైభవాన్ని ప్రతిబింబించే రాణి రుద్రమ చారిత్రక నాటకం, ప్రజా సాహిత్య కళారూపాల ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించనున్నాయి. తరువాత హనుమకొండ వేయి స్తంభాల ఆలయంలో తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కూడా ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్కలతో కలిసి బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ ప్రజల సుఖశాంతులకు, కుటుంబాల ఆనందానికి ప్రతీక అన్నారు. పూలను దైవంగా పూజించే ఈ పండుగ ప్రకృతి పట్ల మన భక్తిని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. వరంగల్ మహానగరం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని వేయి స్తంభాల ఆలయ సాక్షిగా కోరుకుంటున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి వరంగల్‌పై కేంద్రీకృతమై ఉందని, మామునూరు ఎయిర్‌పోర్ట్, టెక్స్టైల్ పార్క్‌తో పాటు పలు రంగాల్లో ప్రత్యేక అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై వరంగల్ ప్రజల విశ్వాసం యథావిధిగా కొనసాగాలని కోరుతూ, ప్రజల సహకారంతో నగరాన్ని రాష్ట్ర రెండో రాజధానిగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు, మేయర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.




# పూలను పూజించే అతిపెద్ద పండుగ బతుకమ్మ

- నగరంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హన్మకొండ,సెప్టెంబర్21(తెలంగాణ ముచ్చట్లు):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో ఎంగిలిపూల బతుకమ్మ పండుగను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబసమేతంగా పర్యటించారు. ఆయనతో పాటు సతీమణి నాయిని నీలిమ రెడ్డి, అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక, ఆడబిడ్డల గౌరవానికి చిహ్నమని పేర్కొన్నారు. మహిళలు, యువత, కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం పండుగ వైభవాన్ని మరింత పెంచుతోందని తెలిపారు. ప్రతి ఇంటిలో పూలతో పేర్చిన బతుకమ్మలు ఆనందాన్ని నింపుతున్నాయని అన్నారు. ఈ పండుగ ద్వారా ప్రకృతిని, సంప్రదాయాలను, కుటుంబ బంధాలను మరింత బలపరుచుకోవాలని ఆకాంక్షించారు.బాలసముద్రంలోని ఏకాశీల పార్క్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బతుకమ్మలు, కోలాట బృందాలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# అమ్మఒడి నా తెలంగాణ పుస్తకం ఆవిష్కరణ
# గ్రామీణ ప్రజలకు నిస్వార్థ సేవలో అంకితం

(మొదటి పేజీ తరువాయి)



"2014లో 11వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 4వ స్థానానికి చేరింది. గిరిజన ప్రాంతాల్లో ఇంకా సదుపాయాలు పరిమితంగా ఉన్నా, ధనికపేదల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది" అన్నారు. నాగేంద్ర మాట్లాడుతూ, ఆయన ఎనిమిదివేల గ్రామాలు, 4,400 ప్రభుత్వ పాఠశాలలను పర్యటించి ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ని పరిశీలించారని తెలిపారు. "కళ్ళు తెరిస్తే దేశం, కళ్ళు మూస్తే భగవంతుడు కనిపించాలి అని మా అమ్మ చెప్పింది. విద్య, ఆరోగ్యం కోసం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. కొమరం భీం పుట్టిన ఊరు పాతరోట గ్రామాన్ని ఈరోజు నుండి దత్తత తీసుకుంటున్నాను" అని ప్రకటించారు.పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమంలో బిట్స్ పిలానీ ఆడిటోరియంలో సిఎండి సింగరేణి బలరాం, వేద కుమార్, పాండురంగారావు ముఖర్జీ తదితరులు పాల్గొన్నారు. పేరాల శేఖర్ రావు పేర్కొన్నట్లు, నాగేందర్ తల్లిదండ్రులు ఈ పర్యటనలకు, స్వచంద సేవలకు కోట్ల రూపాయల ఖర్చు పెట్టారు.

# 100 ఎకరాలకుపైగా కబ్జా.. గాజుల రామారంలో హైడ్రా కూల్చివేతలు



నగరంలోని గాజుల రామారంలో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఇక్కడ 100 ఎకరాలకుపైగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జాదారులు ఆక్రమించారు. 60 నుంచి 70 గజాల్లో ఇళ్లను నిర్మించి రూ.10 లక్షల చొప్పున విక్రయిస్తున్నారు. దీనిపై ఫిర్యాదు అందడంతో హైడ్రా రంగంలోకి దిగింది. ఆక్రమణదారుల చేతుల్లో రూ.4,500 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ఉన్నట్లు గుర్తించింది. సర్వే నంబర్ 397లో నిర్మించిన అక్రమ ఇళ్లను కూల్చివేసింది. మరోవైపు కూల్చివేతలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. తామంతా డబ్బులకు ఇళ్లను కొనుక్కున్నామని.. వాటిని అమ్మిన వాళ్లపై చర్యలు తీసుకోవాలంటూ చిన్న పిల్లలతో కలిసి జేసీబీ వాహనాలకు అడ్డుగా నిల్చొని నిరసన తెలిపారు. ఇక్కడ మొత్తం 300 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. 100 ఎకరాలు కబ్జాకు గురైంది. అక్రమ కట్టడాల కూల్చివేత అనంతరం రూ.15 వేల కోట్ల విలువైన 300 ఎకరాల భూమికి హైడ్రా కంచె వేయనుంది.
హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌కు 10 కి.మీ. దూరంలో ఉన్న గాజులరామారంలోని వందల ఎకరాల ప్రభుత్వ భూముల్లో పక్కా నిర్మాణాలు వెలిశాయి. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, టీజీఐఐసీ, హెచ్ఎండీఏ, హౌసింగ్‌బోర్డు విభాగాలకు దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వాలు భూములిచ్చాయి. ఆయా విభాగాలు తమ కార్యకలాపాలు ప్రారంభించకపోవడంతో కొందరు అక్రమార్కులు గత మూడు, నాలుగేళ్లుగా పథకం ప్రకారం భూములను కబ్జా చేస్తున్నారు.
గాజులరామారంలోని ప్రభుత్వ స్థలాలను అక్కడున్న కొందరు చోటామోటా నేతలు క్రమంగా సొంతం చేసుకుంటున్నారు. మూడున్నరేళ్లలో ఏకంగా 103 ఎకరాల భూములు ఆక్రమించేశారు. ఈ ప్రాంతాల్లో ఎకరా మార్కెట్ విలువ రూ.4050 కోట్ల వరకు ఉంటుంది. ఆ లెక్కన రూ.4500 కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతమయ్యాయి. కుత్బుల్లాపూర్, గాజులరామారం, చింతల్ పరిసర ప్రాంతాల్లో పనులు చేసుకుంటున్న వారికి సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి అమ్మేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు పర్యవేక్షించాల్సిన రెవెన్యూ, విద్యుత్ అధికారుల్లో కొందరు వీరికి సహకరిస్తుండడంతో కరెంటు మీటర్లొస్తున్నాయి. నల్లా కనెక్షన్లూ ఇస్తున్నారు. దీంతో కొందరు అప్పులు చేసి మరీ సొంత ఇళ్లు కొంటున్నారు. వీటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్న కబ్జాదారులు బహుళ అంతస్తుల భవనాలను కట్టుకుని, ఖరీదైన కార్లలో తిరుగుతున్నారు.




# కాపు సంఘం జంట నగరాల సమావేశంలో ఈటల

**కూకట్పల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్పల్లి ప్రగతి నగర్‌లో కాపు సంఘం జంట నగరాల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ హాజరయ్యారు. సభలో ఆయన మాట్లాడుతూ, "సాహసానికి ధైర్యానికి మారుపేరు వంగవీటి మోహన రంగా. ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం అందించేవారు కాపులు. కాపులు భూమి పుత్రులు. హర్యానా, యూపీ వంటి రాష్ట్రాల్లో కూడా మా కులం పెద్ద ఎత్తున ఉంది," అని పేర్కొన్నారు.ఈటల రాజేందర్ తన ప్రసంగంలో స్థానికులకూ, పార్టీ కార్యకర్తలకు, కుల సభ్యులకు ఆకర్షణీయమైన సందేశాన్ని ఇచ్చారు. "మొన్న ఎన్నికల్లో నాకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన అందరికీ నేను రుణపడి ఉన్నాను. మీకు మచ్చ తాకకుండా, నిజమైన సేవను అందిస్తూ, ఎల్లవేళలా ఏ ఆపద వచ్చినా మీకు అండగా ఉంటాను. నా ప్రధాన లక్ష్యం మీ హృదయంలో స్థానం సంపాదించడం," అని ఆయన తెలిపారు.అతనిది కేవలం రాజకీయ ప్రాతినిధ్యం మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతకూ ప్రతీక. ఈటల రాజేందర్ ప్రత్యేకంగా కుల ఐక్యతను, పేద వారికోసం చేసే సేవలను ప్రశంసించారు. "ఐక్యతతో ఉన్న గొప్పతనం గుర్తించబడాలి. మీ భరోసా, ఆత్మవిశ్వాసమే మనం ఎదుర్కొనే ప్రతి సవాళ్లను అధిగమించడానికి మూలం," అని చెప్పారు.సభలో పెద్ద సంఖ్యలో కాపు సంఘం నాయకులు, మహిళా, యువత నాయకులు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమావేశంలో కుల అభివృద్ధి, విద్య, సామాజిక సమైక్యతపై చర్చలు జరిగాయి. సమావేశం చివరలో, సంఘం నేతలతో ఈటల రాజేందర్ ప్రత్యేకంగా ముచ్చటించారు మరియు భవిష్యత్తులో కుల సంక్షేమ కార్యక్రమాలలో పూర్తి మద్దతు ఇవ్వాలని ప్రతిజ్ఞ చేశారు.

# 'ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపునకు మేం వ్యతిరేకం'

**హైదరాబాద్ , తెలంగాణ ముచ్చట్లు:** ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపునకు తాము వ్యతిరేకమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు(ఆదివారం, సెప్టెంబర్ 21వ తేదీ) పాలకవీడు మండలం జవహర్ జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం పనులను ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ' ఆల్మట్టి డ్యాంపై సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది. నేను రేపు స్వయంగా ఢిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచడానికి వ్యతిరేకంగా వాదనలు వినిపిస్తాను. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. వారి హయాంలోనే కూలిపోయింది. తప్పు చేసిన ఎవరినైనా వదిలిపెట్టం. తుమ్మిడిహెట్టి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. కృష్ణా, గోదావరి నది జలాల్లో తెలంగాణకి రావాల్సిన వాటా కోసం ఏ రాష్ట్రంతో నైనా పోరాడుతాం. కృష్ణా, గోదావరి నది జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగింది' అని పేర్కొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో దేశాభివృద్ధి వేగవంతం – మోదీ

"నాగరిక్ దేవోభవ..నినాదంతో ముందుకెళ్తున్నాం. రోజువారీ జీవితంలో మనం అనేక విదేశీ వస్తువులు వాడుతున్నాం. వీటి వాడకం తగ్గించాలి. భారత్‌లో తయారైన వస్తువులే మనం వాడాలి. దేశ ప్రజలంతా స్వదేశీ మంత్రం పాటించాల్సిన అవసరం ఉంది. ప్రతి పౌరుడు స్వదేశీ ప్రతిజ్ఞ తీసుకోవాలి" అని దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీలో మార్పులు అమల్లోకి రానున్న నేపథ్యంలో జాతినుద్దేశించి ప్రసంగించిన ఆయన.. దేవీ నవరాత్రుల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం నుంచి జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం కాబోతోందని, కొత్త చరిత్ర మొదలవుతోందని పేర్కొన్నారు. తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వస్తున్నాయని, ఇవి అన్ని రంగాలకు ఎంతో ప్రయోజనకరమన్నారు. "రేపటి (సోమవారం) నుంచి జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం కానుంది. జీఎస్టీ తగ్గింపు వల్ల పేదలు, మధ్యతరగతికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ మార్పులు రాష్ట్రాల అభివృద్ధికి దోహదం చేస్తాయి. ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుంది. ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ఊతమిస్తాయి. సరికొత్త చరిత్ర సృష్టించేందుకు దోహదం చేస్తాయి""గతంలో అనేక పన్నులతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. 2017లో తీసుకొచ్చిన జీఎస్టీ ద్వారా కొత్త అధ్యాయం మొదలైంది. దేశంలోని అన్ని వర్గాలతోనూ చర్చించి ఈ సంస్కరణలు తెచ్చాం. రేపటి నుంచి కేవలం రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. "పేదలు, మధ్యతరగతి ప్రజలు ఉపయోగించే అనేక వస్తువులపై సున్నా జీఎస్టీ ఉంటుంది. ఇది వారికి డబుల్ బొనాంజా. ఇప్పటికే రూ.12లక్షల వరకు ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇచ్చాం. జీఎస్టీ సవరణలతో ఇప్పటివరకు 12శాతం పరిధిలో ఉన్న 99శాతం వస్తువులు 5శాతం పరిధిలోకి వచ్చాయి. రేపటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గనున్నాయి. జీఎస్టీతో వన్ నేషన్‌వన్ ట్యాక్స్ స్వప్నం సాకారమైంది" అని ప్రధాని తన ప్రసంగంలో వివరించారు.

# ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ పండుగ



**నాచారం, సెప్టెంబర్ 21(తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గ నాచారం డివిజన్‌లో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ఎంగిలి పూల బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకుంది. డివిజన్‌లోని వివిధ కాలనీల నివాసులు ఈ పండుగలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పురాతన సంప్రదాయానికి అనుగుణంగా ప్రతి ఇంటిలోనూ ఎంగిలి పూల బతుకమ్మలను అలంకరించి, మహిళలు పల్లకీలలో పూలతో కాంతివంతమైన బతుకమ్మను ఎత్తి ఆడబాటతో నాట్యం చేశారు.కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత, పిల్లలు మొత్తం కలసి పల్లకీతో పాటుగా, సాంస్కృతిక కార్యక్రమాలు, గేయాలు, నృత్యాలు మరియు ఆటలతో పండుగను మరింత వర్ణమయంగా మార్చారు. డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ మన సంస్కృతికి చిహ్నం. ప్రతీ యువత మరియు చిన్నారి ఈ పండుగను ఆనందంగా జరుపుకోవడం ఎంతో సంతోషకరం" అన్నారు.
ప్రాంతీయుల సానుభూతితో మరియు ఉత్సాహంతో నాచారం డివిజన్‌లో ఈ బతుకమ్మ పండుగ ఒక సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.



# రైతులకు సకాలంలో యూరియా పంపిణీ...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం బ్యూరో చీఫ్,సెప్టెంబర్-21, తెలంగాణ ముచ్చట్లు;** వానాకాలం పంటల సాగుకు అవసరమైన యూరియాను రైతులకు సకాలంలో సరఫరా చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు అవసరమైన 45,678 మెట్రిక్ టన్నుల యూరియాలో 41,000 మెట్రిక్ టన్నులు కేటాయించబడగా, ఇప్పటివరకు 32,494 మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

76 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (PACS), 26 ఆగ్రో రైతు సేవాకేంద్రాలు, 446 ప్రయివేటు డీలర్ల ద్వారా పంపిణీ జరుగుతుందని తెలిపారు. రైతుల సౌకర్యం కోసం 66 కొత్త కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, యూరియా కేంద్రాల వద్ద కూపన్ల ఆధారంగా పంపిణీ జరుగుతోందని తెలిపారు. అధిక సంఖ్యలో రైతులు వచ్చినా అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సహకార సంఘాల ద్వారా మాత్రమే పంపిణీ చేయడం వలన బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలు, అధిక ధరలకు అమ్మకాలు పూర్తిగా నియంత్రించబడ్డాయని కలెక్టర్ అన్నారు. ప్రతి 2,500 ఎకరాలకు ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటుతో రైతులకు ప్రయాణ భారం తగ్గిందని వివరించారు. ఇకనుండి జిల్లాకు కేటాయించిన యూరియా మొత్తాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మాత్రమే పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. జిల్లాలోని ప్రతి రైతుకు సరైన సమయంలో యూరియా అందేలా పర్యవేక్షణ కొనసాగుతుందని, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సమర్థవంతంగా స్యాండ్ బజార్ల ద్వారా ఇసుక సరఫరా

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 21, తెలంగాణ ముచ్చట్లు;** జిల్లాలో గృహ నిర్మాణ పనులకు, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళు సహా అన్ని నిర్మాణాల అవసరాలకు తగినంత ఇసుక అందుబాటులో ఉన్నదని, పారదర్శకంగా, సమర్థవంతంగా ఇసుక సరఫరాకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టి ఎస్ ఎం డి సి) ఆధ్వర్యంలో జిల్లాలో కూసుమంచి, మధిర, కామేపల్లి, సత్తుపల్లి, ఖమ్మం లలో స్యాండ్ బజార్‌లను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి స్యాండ్ బజార్ లలో ఇప్పటి వరకు మొత్తం 5194 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా, అందులో 634 మెట్రిక్ టన్నులు వివిధ అవసరాలకు సరఫరా చేసినట్లు, ఇంకను 4560 మెట్రిక్ టన్నుల ఇసుక స్యాండ్ బజార్ లలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి 1,100/ లకే మెట్రిక్ టన్ను ఇసుక అందిస్తున్నట్లు తెలిపారు.

కూసుమంచి స్యాండ్ బజార్ లో 1058 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా, అందులో ఇప్పటి వరకు 634 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడం జరిగిందని, 424 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నదని, అలాగే మధిర లో 1164 మెట్రిక్ టన్నులు, కామేపల్లిలో 832 మెట్రిక్ టన్నులు, ఖమ్మం లో 1500 మెట్రిక్ టన్నులు, సత్తుపల్లి స్యాండ్ బజార్‌లో 640 టన్నుల ఇసుక నిల్వ ఉందని కలెక్టర్ తెలిపారు. ఇసుక రీచ్ లను మహిళా సంఘాలకు కేటాయించి కూపన్ ల ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు సరఫరా చేస్తున్నామని, ఇసుక సరఫరా పారదర్శకతతో, సమయానికి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇసుక కొరత రాకుండా జిల్లాలో సమన్వయంతో పంపిణీ జరుగుతుందని, ఎటువంటి సమస్యలైనా ఎదురైతే వెంటనే జిల్లా స్యాండ్ కమిటీకి సమాచారం అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# కాకర్లపల్లిలో విద్యుత్ షాక్‌తో ఎలక్ట్రిషన్ కు గాయాలు.!



**సత్తుపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ ముచ్చట్లు):** సత్తుపల్లి మండలం కాకరపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ కు గురై ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన ధర్మసోత్ రామకృష్ణ అదే గ్రామంలో ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం గ్రామానికి చెందిన ఒక రైతు వ్యవసాయ పొలంలో మోటార్ ఫ్యూజ్ పోయిందని రామకృష్ణకు తెలియజేయగా రామకృష్ణ మరో వ్యక్తి బోడ శ్రీను తో కలిసి ట్రాన్స్ఫార్మర్ దగ్గర విద్యుత్ సరఫరా నిలిపేందుకు ప్రయత్నించాడు. ఆ సమయంలో రామకృష్ణ మెడలో ఉన్న మెటల్ చైన్ 33/11 విద్యుత్ లైన్ సరఫరా ఓతున్న వైర్ కు తగలడంతో రామకృష్ణ విద్యుత్ షాక్ కు గురయ్యాడు, ఫలితంగా మెడలోని భాగం నల్లగా కాలిపోయింది. వెంటనే స్థానికులు అప్రమత్తమై 108కి సమాచారం అందించగా అక్కడికి చేరుకున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ పైలెట్ మహేష్ మార్గం మధ్యలోనే ప్రథమ చికిత్స అందించి సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సత్తుపల్లి విద్యుత్ శాఖ అధికారులు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# శాంతి పూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త

- ధార్మిక సభలో మాజీ రాజ్యసభ సభ్యులు మౌలానా ఓబేదుల్లా ఖాన్
- యువతీ యువకులు పాశ్చాత్యా పోకడలకు దూరంగా ఉండాలి*
- రాంపూర్ ఎంపీ మౌలానా మహిబుల్లా నద్వి







**ఖమ్మం బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 21,తెలంగాణ ముచ్చట్లు;** ప్రపంచంలో శాంతి పూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని ముస్లిం పర్సనల్ లా బోర్డు జాతీయ ఉపాధ్యక్షులు మాజీ రాజ్య సభ సభ్యులు మౌలానా ఒబేదుల్లా ఖాన్ అజ్మీ,రాంపూర్ ఎంపీ మౌలానా మహీబుల్లా నాద్వి అన్నారు. తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ధార్మిక సభ జరిగింది.సభకి ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూల నుండి భారీగా తరలివచ్చిన జన సమూహంతో ఖమ్మం నగరంలో భారీ మోటార్ సైకిల్ తో శాంతి ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ప్రెసిడెంట్ మౌలానా షేక్ ముజాహిద్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా,ముస్లిం ఐక్య సంఘం వైస్ ప్రెసిడెంట్ హుస్సేన్ సాహెబ్ పర్యవేక్షణలో జరిగిన ధార్మిక సభ రాత్రి 12:00 గంటల వరకు జరిగింది.జిల్లా నలుమూలల నుండి భారీగా తరలివచ్చిన జనంతో కలక్షేత్రం కిక్కిరిసిపోయింది.వివిధ రాష్ట్రాల నుంచి సభకు హాజరైన గురువులు మహమ్మద్ ప్రవక్త బోధనలు
వినిపించారు.ప్రవక్త బోధనల వింటూ చివర బస్సు పోయిన పరవాలేదు అని భావించిన జనం సభ హాల్ నుండి ఒకరు కూడా బయటికి వెళ్లకుండా కూర్చున్న చోటనే అర్ధ రాత్రి వరకు బోధనలు విన్నారు.మౌలానా ఒబెదుల్లా ఖాన్ అజ్మీ,మౌలానా మహిబుల్లా నాద్వి ప్రవక్త బోధనలు సుదీర్ఘంగా బోధించారు.మహమ్మద్ ప్రవక్త పాశ్చాత్యా పోకడలకు దూరంగా ఉండాల్సిన అవసరం యువతీ యువకుల్లో ఉండాలని ఆనాడే బోధించారని నేటి తరం యువతి యువకులు ఆయన బోధనలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు.ఈ లోకానికి చిట్ట చివరి ప్రవక్త మహమ్మద్ ఆయన సకల మానవాళి కోసం పంపబడ్డారు అని వివరించారు.ముహమ్మద్ ప్రవక్త ఒక జాతీయవాది నాయకుడు కారు. దేవుడు ఆయనను సర్వ సృష్టి కోసం ఒక కారుణ్యంగా చేసి పంపించాడు అని ఆయన ప్రతీ వ్యక్తిని మతం కులం జాతి దేశం అనే తేడా లేకుండా అందరిని ప్రేమించారని ప్రపంచ శాంతి కోసం మహమ్మద్ ప్రవక్త పాటుపడ్డారని వివరించారు.అలాగే ఆయన విశ్వ మానవ సోదర భావాన్ని బోధించారని తెలిపారు.అనంతరం మరికొందరు గురువులు ప్రవక్త బోధనలు వినిపించారు.



# మైనంపల్లి ఆశీర్వాదంతో పిట్టల నాగరాజ ఆర్థిక సాయం

**అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ కాంగ్రెస్ లీడర్‌కు అండగా**

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 21 (తెలంగాణ ముచ్చట్లు):** ప్రజాసేవలో ఎప్పుడూ ముందుండాల ని సంకల్పంతో కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేస్తున్న పిట్టలల నాగరాజ మళ్లీ ఒక సేవా కార్యక్రమంలో తన మానవత్వాన్ని చాటుకున్నారు.137వ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో నివాసం ఉంటున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పిడుగు వెంకటేష్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీనివల్ల ఆయన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పిట్టల నాగరాజ, మైనంపల్లి హన్మంతన్న ఆశీర్వాదం తో వెంటనే స్పందించారు.వెంకటేష్ కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.15,000/ ఆర్థిక సహాయం, అలాగే రూ.5,000/ విలువైన మందులు అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజ మాట్లాడుతూ – "మా నేత మైనంపల్లి హన్మంతన్న, అలాగే మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్న ఆశీర్వాదం ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ కష్టసమయంలో ప్రజలకు అండగా ఉంటుంది. ఇది మన కర్తవ్యం" అని అన్నారు.సాయం అందుకున్న వెంకటేష్ ఆనందభాష్పాలతో స్పందిస్తూ – "నా పరిస్థితిని అర్థం చేసుకొని దేవుని రూపంలో వచ్చి సహాయం చేశారు. మా కుటుంబం ఎప్పటికీ మర్చిపోలేని ఉపకారం ఇది" అని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానికులు పాల్గొని పిట్టల నాగరాజ చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.





# అమావాస్య అన్నప్రసాదం.. పించన్ల పంపిణీ

**ఏ ఎస్ రావు నగర్, సెప్టెంబర్ 21 (తెలంగాణ ముచ్చట్లు):** వాసవి మిత్రమండలి మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ వద్ద అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ ఘనంగా జరిగింది. భక్తులందరికీ అన్నప్రసాదం అందించగా, ఆత్మీయ వాతావరణంలో సాంప్రదాయబద్ధంగా కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం సామాజిక సేవలో భాగంగా కుషాయిగూడకు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మ, కొండూరి విజయ, తోడుపునూరి ఉమారాణి, పడకంటి కమలమ్మలకు ఈ నెల పించను అందజేశారు. ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున మొత్తం నలుగురికి పంపిణీ చేశారు. వాసవి మిత్ర మండలి సభ్యులు పేదవారిని ఆదుకోవడం సమాజంలో మంచి ఉదాహరణగా నిలుస్తుందని హాజరైనవారు అభినందించారు.

ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త మాట్లాడుతూ, "అమావాస్య రోజున భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయడం మా ఆనవాయితీ.అదేవిధంగా పేద వృద్ధులకు ప్రతినెలా పించను అందించడం ద్వారా వారి జీవనోపాధికి తోడ్పడతాం. సేవే మాకు ధర్మం" అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, కోశాధికారి రాముని తిరుమలేష్ గుప్త, కార్యనిర్వాహక కార్యదర్శి గంప కృష్ణ గుప్త, ఉపాధ్యక్షులు నంగునూరి అశోక్ గుప్త, తాటి శ్రీనివాస్ గుప్త, చెన్న చక్రపాణి గుప్త, కార్యదర్శులు బాచెల్లి నవీన్ గుప్త, అమర కృష్ణ గుప్త, చందా సంతోష్ గుప్త, కార్యవర్గ సభ్యులు మిర్యాల అరుణ్ కుమార్ గుప్త, రాయికంటి వేణు గుప్త తదితరులు పాల్గొన్నారు. అలాగే సభ్యులు ఉప్పల శ్రీనివాసులు గుప్త, పెద్ది శ్రీనివాస్ గుప్త, నీలా శివకుమార్ గుప్త, కందే శివగుప్త, చంద్రగిరి తారకేశ్వర్ గుప్త, అర్థం శ్రీనివాస్ గుప్త, బుస్స శ్రీనివాస్ గుప్త, రవ్వ ఈశ్వరరావు గుప్త, బెల్లీదే భగవాన్ గుప్త, నంబూరి నాగేంద్ర గుప్త, గెల్వి ప్రసాద్ గుప్త, కూర శ్రీనివాస్ గుప్త, పెద్ది నవీన్ గుప్త, తాళ్లపెల్లి రాజు గుప్త, కోటంశెట్టి రామలింగయ్య గుప్త, వంగపెల్లి రాజ్‌కుమార్ గుప్త, కొండూరి లక్ష్మణరావు గుప్త తదితరులు పాల్గొన్నారు.స్థానికులు వాసవి మిత్రమండలి చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత కొనసాగాలని ఆకాంక్షించారు.

# ఎంపీ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ఖమ్మం బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 21, తెలంగాణ ముచ్చట్లు;** అనారోగ్య సమస్యల్లో ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన భాగం శ్రీనివాసరావు కి ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి సిఫార్సుతో సుమారు 40,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తంబూరి దయాకర్ రెడ్డి చేతుల మీదుగా ఎంపీ క్యాంప్ కార్యాలయంలో అందజేయటం జరిగినది. లబ్ధిదారుడు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి రెవిన్యూ గృహ నిర్మాణ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మద్దినేని స్వర్ణకుమారి , కొప్పుల చంద్రశేఖర్ టెలికాం డైరెక్టర్ ఇమ్మినేని కృష్ణ బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు ఇంకా ఎంతమంది ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు ఎస్వీ నగర్‌లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా

**నాగారం, సెప్టెంబర్ 21 (తెలంగాణ ముచ్చట్లు):** దసరా శరన్నవరాత్రుల మొదటి రోజు సందర్భంగా నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు ఎస్వీ నగర్ రోడ్ నెంబర్ 1లో ఎంగిలి పూల బతుకమ్మ ఉత్సవాలు ఉత్సాహంగా జరిగాయి. స్థానిక మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కుటుంబ సమేతంగా భారీ ఎత్తున హాజరయ్యారు.పూలతో పేర్చిన బతుకమ్మలను మహిళలు ఊరేగింపుగా తీసుకువచ్చి, పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే రీతిలో బతుకమ్మ పూజలు జరిపారు. ఈ వేడుకల్లో చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు అందరూ సంప్రదాయ దుస్తుల్లో అలరించారు.ఈ కార్యక్రమంలో కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి, మానస, మౌనిక, సుహాసిని, సుమలత, చంద్రకళ, కళావతి, నళిని, అనసూయ, రాజేశ్వరి, నర్మదా, పద్మిని, విజయలక్ష్మి, నీరజ, అరుణ తదితరులు పాల్గొని బతుకమ్మను అలంకరించారు.వేడుక ముగింపులో మహిళలు ఒకరికి ఒకరు తాంబూలాలు పంచుకోవడంతో పాటు, సంబరాలకు హాజరైన ప్రతి ఒక్కరికి ప్రసాదం పంపిణీ చేశారు. బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తున్నాయని, ఇలాంటి పండుగలు మనసుకు ఆనందాన్ని పంచుతాయని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

సోమవారం-22- సెప్టెంబర్ 2025

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# సత్తుపల్లి నూతన జి.ఎం. కార్యాలయ భవనం పరిశీలన.!

- జి.ఎం. నియామకం చేపట్టాలి, కార్యాలయం ప్రారంభించాలి.
- రాష్ట్ర కాంగ్రెస్ నేత మట్టా దయానంద్





**సత్తుపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ ముచ్చట్లు):** సత్తుపల్లి పట్టణంలో నిర్మాణం పూర్తయిన సింగరేణి నూతన జి.ఎం. కార్యాలయ భవనాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ ఆదివారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్తుపల్లి సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వెంటనే జి.ఎం. నియామకం చేపట్టాలని, జి.ఎం. కార్యాలయాన్ని ప్రారంభించి పూర్తి స్థాయి కార్యకలాపాలు మొదలు పెడితే ఉద్యోగులకు తక్షణ సహాయం అందుతుందని తెలిపారు. సత్తుపల్లి పరిధిలోనే సింగరేణి సుమారు 16 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని గుర్తుచేసిన దయానంద్, ఇంత పెద్ద ఉత్పత్తి జరుగుతున్న ప్రదేశంలో జి.ఎం. స్థాయి కార్యాలయం లేకపోవడం విచారకరమని అన్నారు. కార్యాలయం ప్రారంభం ద్వారా స్థానికంగా సింగరేణి ప్రభావిత ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తరువాత ఆయన సింగరేణి అధికారుల క్వార్టర్స్ నిర్మాణ పనులు, సింగరేణి కమ్యూనిటీ హాల్, కిష్టారం బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలను కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్. ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు, సంక్షేమ అధికారి దేవదాస్, సివిల్ విభాగ అధికారులు రవి, నవీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, నరుకుళ్ళ అప్పారావు, ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, ఫిట్ నాయకులు రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు, కోటి, నాగేందర్, పొట్టి కిరణ్, రఫీ, రషీద్, నరేందర్, మురళి, రామచందర్, రాజేందర్, రాంబాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ రోజుకు చేరిన గిరిజన హాస్టల్స్ డైలీవేజ్ వర్కర్స్ సమ్మె.!

- బతుకమ్మతో బాధలు వ్యక్తం చేసిన కార్మికులు
- సోమవారం నుంచి సమ్మె ఉధృతం: సీఐటీయూ




**సత్తుపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ ముచ్చట్లు):** సీఐటీయూ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజ్ వర్కర్స్ సమ్మె ఆదివారం తో 10వ రోజుకు చేరింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో కార్మికులు తమ సమ్మె శిబిరంలో బతుకమ్మ ఆడుతూ, పాటల రూపంలో తమ సమస్యలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యుడు కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ, సోమవారం నుంచి సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో ఇతర జిల్లాలతో పోలిస్తే తక్కువ వేతనం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిన సొమ్మును ఏరియర్స్ రూపంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్చలకు ముందుకు రావాలని, కార్మికుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు లక్ష్మి, సుశీల, సీతారత్నం, పార్వతి, వెంకటేశ్వరరావు, సత్యవతి, జమలమ్మ, సునీత, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకునికి ఆర్యవైశ్యులు ఆర్థిక సాయం.!




**సత్తుపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ ముచ్చట్లు):** సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన యువకుడు బొత్స కార్తీక్ విద్యుత్ శాఖలో ప్రైవేట్ వర్కర్‌గా పనిచేస్తూ ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ప్రస్తుతం కార్తీక్ హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యానికి రోజుకు లక్షన్నర రూపాయల వరకు ఖర్చవుతోంది. ఇంకా మరో 15 రోజుల పాటు చికిత్స కొనసాగాల్సి ఉన్న పరిస్థితి నెలకొంది.

కార్తీక్ తల్లి సోడాలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది. తండ్రి మరణించడంతో కుటుంబం తీవ్ర పేదరికంలో ఉంది. ఈ విషయాన్ని తెలుసుకున్న సత్తుపల్లి, బేతుపల్లి, రామనగరం, గంగారం గ్రామాలకు చెందిన ఆర్యవైశ్యులు, వాసవి క్లబ్ బుగ్గపాడు గ్రామం, గంగారం గ్రామ ప్రజలు ముందుకు వచ్చారు. రాచమల్ల రాము, వంకదారు వాసుల ఆధ్వర్యంలో రూ.15 వేలను సేకరించి, ఫోన్‌పే ద్వారా హైదరాబాద్‌లోని ఆసుపత్రి వద్ద ఉన్న ఆర్యవైశ్య సంఘం ఖమ్మం జిల్లా సభ్యులు కంభంపాటి రామకృష్ణకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో వందనపు వెంకటేశ్వరరావు, వంకాయల వరప్రసాద్, రాచమల్ల నాగేంద్రరావు, రాచమల్ల రవికుమార్, నారాయణరావు, సమయమంతుల పెద్ద బసవరావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, సుగ్గల బాబు, ముత్తా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ పుస్తక సమీక్ష




**ఖమ్మం బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 21, తెలంగాణ ముచ్చట్లు;** ప్రవక్త ముహమ్మద్ - మానవాళికి మార్గదర్శి ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిన అసమాన వ్యక్తిత్వాలలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరు అగ్రగణ్యంగా నిలుస్తుంది. ఆయన జీవితాన్ని పరిశీలించిన ప్రతి ఒక్కరూ, పండితుడూ ఒకే నిర్ణయానికి వచ్చాడు - ముహమ్మద్ మానవాళి కొరకు కరుణగా పంపబడ్డారు. ప్రొఫెసర్ కె.ఎస్. రామకృష్ణ రావు రచించిన "ఇస్లాం ప్రవక్త ముహమ్మద్" పుస్తకం ఈ సత్యాన్ని మరోసారి మనకు గుర్తు చేస్తుంది. ఆయన సాదాసీదా జీవనశైలి, న్యాయం పట్ల అంకితభావం, కరుణా హృదయం, నిజాయితీ, ధైర్యం ఇవన్నీ మానవాళి కోసం శాశ్వత ఆదర్శాలుగా నిలిచాయి. ముఖ్యంగా ఆయన బోధనలు సమానత్వం, మహిళా గౌరవం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యం వంటి అంశాలలో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. ఇక్కడ గమనించదగిన విషయం ఏమిటంటే, ఈ గ్రంథం కేవలం ముస్లింల దృష్టితోనే కాదు, ఇతర మత పండితులు, చరిత్రకారులు చెప్పిన సాక్ష్యాలతోనూ ప్రవక్త ముహమ్మద్ మహత్తును ప్రతిపాదించింది. అలా చేయడం ద్వారా పుస్తకం విశ్వసనీయతను సంపాదించింది. ఇప్పటి ప్రపంచంలో మతం పేరుతో విభేదాలు పెరుగుతున్నాయి. అటువంటి వేళ ప్రవక్త శాంతి సందేశం, మానవతా బోధనలు మరింత ప్రాసంగికమవుతున్నాయి. ఆయన చూపిన మార్గం ద్వేషం కంటే ప్రేమ గొప్పదని, అసమానతల కంటే సమానత్వం శక్తివంతమని, హింస కంటే కరుణ శాశ్వతమని చెబుతోంది. మత, వర్గ, జాతి భేదాలకతీతంగా ప్రతి ఒక్కరూ ఈ పుస్తకాన్ని చదవాలి. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ జీవితం మనిషి ఏ స్థాయిలో మానవీయతను ఆచరించగలడో చూపించే శాశ్వత సాక్ష్యం. సమాజంలో న్యాయం, శాంతి, సోదరభావం నెలకొల్పాలంటే ఆయన బోధనలు మరల మనకు మార్గదర్శకత్వం చేయవలసిందే.

– ముహమ్మద్ ముజాహిద్, 9640622076

# బతుకమ్మ పండుగతో తెలంగాణ సాంస్కృతిక వెలుగులు



పలుస శంకర్ గౌడ్
జిల్లా సాహితి కళావేదిక అధ్యక్షులు

**వనపర్తి,సెప్టెంబర్20(తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ అస్తిత్వానికి, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలుస్తోందని జిల్లా సాహితి కళావేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ అన్నారు. ఆదివారం నుండి ప్రారంభమవుతున్న ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా రాష్ట్ర, జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో బతుకమ్మ వెలుగులు నింపాలని కోరుకున్నారు.పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతిలో తెలంగాణ ప్రత్యేకతను చాటుతున్నదని తెలిపారు. తొమ్మిది రోజుల పాటు ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే ఈ పండుగ పల్లెల్లో, పట్టణాల్లో మహిళలు, చిన్నారులతో ఉత్సాహభరితంగా కొనసాగుతుందని వివరించారు. సబ్బండ వర్గాల భాగస్వామ్యంతో బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తు చేశారు. కష్టాల నుండి ప్రజలను రక్షించి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రకృతి మాత బతుకమ్మను ప్రార్థిస్తున్నానని పలుస శంకర్ గౌడ్ తెలిపారు.

# శ్రీ చైతన్య కరికులం లో బతుకమ్మ వేడుకల సందడి.!



**సత్తుపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ ముచ్చట్లు):** సత్తుపల్లి పట్టణంలో శ్రీ చైతన్య కరికులం లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి సాంప్రదాయ గీతాలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. నాగరాజు బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించి, తెలుగు సంప్రదాయ సంస్కృతి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం బతుకమ్మ పాటలతో మార్మోగింది.

# సత్తుపల్లి బీసీ కాలేజ్ హాస్టల్‌లో తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం.!



**సత్తుపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ ముచ్చట్లు):** సత్తుపల్లి పట్టణం, బీసీ కాలేజ్ హాస్టల్‌లో తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని బీసీహెచ్‌డబ్ల్యుఓ, ఐన.అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

హాస్టల్‌లో ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన భోజనం, చదువు సదుపాయాలు, ఇతర ప్రభుత్వ వసతులపై తల్లిదండ్రులకు వివరాలు తెలియజేశారు. అంతేకాక విద్యా విషయాలపై, రాబోయే పోటీ పరీక్షలపై విద్యార్థులకు మార్గదర్శక సూచనలు చేశారు.

జేవీఆర్ కాలేజీ లెక్చరర్, ఐన. కృష్ణారావు, డీఏవి స్కూల్ టీచర్ జైరాజ్, సిద్ధారం స్కూల్ టీచర్ లక్ష్మణాచారి, నరేష్, బీసీ కాలేజ్ బాలికల హెచ్‌డబ్ల్యుఓ హేమలత సమావేశంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

విద్యార్థుల తల్లిదండ్రులు యాలాద్రి, తిరుపతిరావు, హైమావతి, శ్రీను, రవి, హాస్టల్ వర్కర్ వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాంస్కృతిక ఉత్సాహంతో హెవెన్లీ గేట్ స్కూల్ బతుకమ్మ వేడుకలు



గట్టు దయాకర్ – పాఠశాల కరస్పాండెంట్

**పెద్దమందడి,సెప్టెంబర్21(తెలంగాణ ముచ్చట్లు):**పెద్దమందడి మండలం మోజర్ల హెవెన్లీ గేట్ స్కూల్‌లో శనివారం బతుకమ్మ పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా జరుపుకున్నారు. తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఈ వేడుకలో బాలికలు రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను తయారు చేసి ప్రదర్శించారు.

ప్రతి తరగతి నుండి విద్యార్థులు, విద్యార్థినులు బతుకమ్మలు తయారు చేసి గౌరమ్మను పూజించారు. సరస్వతి మాత విగ్రహాన్ని నూతన వస్త్రాలతో అలంకరించి పూలమలంకారం చేసి వేడుకలు ప్రారంభించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ చుట్టూ నృత్యం చేస్తూ పాటలు పాడి వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గట్టు దయాకర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ, దసరా ఉత్సవాల ప్రాధాన్యం వివరించారు. "చెడుపై మంచి ఎల్లప్పుడూ గెలుస్తుంది. దసరా మనకు సత్యం, ధర్మం యొక్క ప్రాముఖ్యతను బోధిస్తుంది" అని అన్నారు. దసరా సెలవుల్లో సమయం వృథా చేయకుండా, ఇంటిదగ్గర క్రమశిక్షణతో చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, ఎస్. నందిని, వరలక్ష్మి, స్వర్ణలత, ఎం. నందిని, యాదయ్య, అరుణ్, సిబ్బంది జి.వరలక్ష్మి, దేవానందం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# మున్నూరు కాపు ఉద్యోగులు ఐక్యంగా ఉండాలి!



**సత్తుపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ ముచ్చట్లు):** మున్నూరు కాపు ఉద్యోగుల ఐక్యత ఇతరులకు ఆదర్శంగా నిలవాలని మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం కోఆర్డినేటర్ కొత్త శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టాలెంట్ స్కూల్‌లో మున్నూరు కాపు ఉద్యోగుల అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల ప్రెస్‌క్లబ్ చైర్మన్‌గా ఎన్నికైన తోట కిరణ్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్న కోట ఇందిర, స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన రామిశెట్టి శ్రీనివాసరావు, పసుపులేటి రజనీదేవి లను సత్కరించారు. అనంతరం సంఘం బలోపేతానికి పలు సూచనలు నాయకులు చేశారు. ఈ కార్యక్రమంలో జల్లిపల్లి మురళీమోహన్, గనిపిశెట్టి రమేష్, ఏ.ఎస్. ప్రకాశరావు, తాటి ప్రసాద్, దొడ్డ వెంకటేశ్వరరావు, రామిశెట్టి లక్ష్మణరావు, మల్లీశ్వరి, టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు, దూళ్ల సౌజన్య, తోట శారద తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఈటల రాజేందర్ కు ఉత్సవాల ఆహ్వానం మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

గాంధీ పార్క్‌లో దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 21 (తెలంగాణ ముచ్చట్లు):** మల్కాజిగిరి గాంధీ పార్క్ ప్రాంగణంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రంగురంగుల దీపాలతో వెలిగిపోయిన పార్క్‌లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, శక్తి స్వరూపిణి అమ్మవారి ఆరాధనతో వేదిక సందడి చేసింది.ఉత్సవాల తరపున మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి ప్రత్యేక ఆహ్వానం అందజేయడం విశేషం. ఈ కార్యక్రమంలో నాయకులు జనార్ధన్, నవీన్ పాల్గొని భక్తులతో కలిసి ఉత్సవాల్లో భాగమయ్యారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్ మాట్లాడుతూ, "దసరా నవరాత్రి ఉత్సవాలు మన ఆచారాలు, సంప్రదాయాలను తరం తరాలకు చాటిచెప్పే స్ఫూర్తిదాయకమైన సందర్భాలు. ప్రజలంతా కలిసి జరుపుకునే ఈ ఉత్సవాలు సామాజిక సౌభ్రాతృత్వానికి ప్రతీక" అని అన్నారు.వేదికపై అలంకరించిన అమ్మవారి విగ్రహం, పూలతో ముస్తాబైన ప్రాంగణం, భక్తుల నినాదాలతో గాంధీ పార్క్ దసరా వేడుకలకు ఆధ్యాత్మిక క్షేత్రంలా మారింది.

# ఆర్థిక సమస్యల కారణంగా భార్య, కుమార్తె మిస్సింగ్ –భర్త ఫిర్యాదు





**మల్కాజ్గిరి, సెప్టెంబర్ 21 (తెలంగాణ ముచ్చట్లు):** రాచకొండ కమిషనరేట్ పరిధిలో మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ లో ఆర్థిక సమస్యల కారణంగా భార్య, కుమార్తె మిస్సింగ్ గుండ్ల తోటి నాగేశ్వరావు (46), సెక్యూరిటీ గార్డ్, బ్రహ్మయ్య సంతానం, మల్లికార్జున నగర్, నివాసి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆయన వివరాల ప్రకారం, ఆర్థిక సమస్యల కారణంగా భార్య రెబికా (45) తో తరచుగా గొడవలు జరిగాయని, ఈ నేపథ్యంలో 12 సెప్టెంబర్ 2025 మధ్యాహ్నం 2 గంటలకు ఆమె మరియు కుమార్తె స్టెల్లా జెస్సీ (20) ఇంటి నుండి తెలియకుండా బయలుదేరి, బంగారం, బట్టలు మరియు ఇతర విలువైన వస్తువులను తీసుకెళ్లారని తెలిపారు.ఫిర్యాదుదారుడు తరువాత ఫోన్ ద్వారా సంప్రదించడానికి ప్రయత్నించినప్పటికీ, భార్య ఫోన్ స్విచ్ ఆఫ్ లో ఉండటంతో ఎక్కడ ఉన్నారో తెలియకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఫిర్యాదు ప్రకారం, స్థానికులు, స్నేహితులు, పరిచయముల వద్ద వెతికినా ఎటువంటి సమాచారం లభించలేదు. భౌతిక వివరాలు ఇలా ఉన్నాయి:రెబికా: ఎత్తు 5.4 అడుగులు, గోధుమ రంగు, తెలుగు, హిందీ, ఇంగ్లీష్, కన్నడ భాషలు తెలుసు.స్టెల్లా జెస్సీ: ఎత్తు 5.3 అడుగులు, గోధుమ రంగు. పోలీసులకు ఈ ఫిర్యాదు అందగానే కింద మహిళల మిస్సింగ్ కేసు నమోదు చేసి, ఏ. కృష్ణ, సిప్ కు దర్యాప్తు బాధ్యత అప్పగించబడింది. పోలీసులు, స్థానిక వాసీలు మరియు కుటుంబ సభ్యుల తో సంప్రదింపులు కొనసాగిస్తూ, మిస్సింగ్ అయిన వారిని సురక్షితంగా కనుగొని భర్తతో కలిపేలా చర్యలుతీసుకుంటున్నారు. రాచకొండ కమిషనరేట్ పోలీస్ మల్కాజ్గిరి పోలీస్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

# ఎంటిఏఆర్ టెక్నాలజీస్ కార్మిక సంఘం ఎన్నికల ప్రచారంలో ఈటల రాజేందర్



**మేడ్చల్ మల్కాజిగిరి, సెప్టెంబర్ 21(తెలంగాణ ముచ్చట్లు):** ఎంటిఏఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ కార్మిక సంఘం ఎన్నికల సందర్భంగా బి ఎం ఎస్ తరపున మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన కార్మికుల కృషి, వారి సంకల్పం, మరియు ప్రభుత్వ పనితీరు పై ఉత్సాహభరితంగా ప్రసంగించారు.కార్మికుల సంకల్పం మరియు హక్కులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "కార్మికులు తమ కృషితో కంపెనీని ప్రగతిశీల స్థాయికి తీసుకొచ్చారు. వారు కోరుకునేది ఒకటే—సమంజసమైన జీతం, ఖర్చులకు తగిన పెరుగుదల, పిఎఫ్, హెల్త్ కార్డులు. నాయకులుగా మేము చూడేది, మీరు సంతోషంగా ఉన్నారా, కష్టంలో ఉన్నారా అని. కష్టంలో ఉన్న వారికి మేము ఎల్లప్పుడూ తోడుగా ఉంటాము," అని పేర్కొన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో రాష్ట్ర, దేశ ప్రగతి ఈటల రాజేందర్ భారత్ లో 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'మేడ్ ఇన్ ఇండియా' నినాదాలను సాక్షాత్కారం చేశారని, స్వదేశీ వస్తువుల ఉత్పత్తికి ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్య నిర్ణయాలను మోడీ ప్రభుత్వం తీసిందని పేర్కొన్నారు. "మన దేశం అత్యధిక యువశక్తి ఉన్నదేశం. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం బడ్జెట్ లో నాలుగు లక్షల కోట్ల రూపాయలను కేటాయించింది. మూతబడిన కర్మగారాలను తెరిచి, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణను సాధించింది. నవరత్న కంపెనీలను లాభాల్లోకి మార్చిన ఘనత మోడీకి చెందుతుంది," అని చెప్పారు.నిర్దిష్ట హామీలపై విమర్శలు ఎన్నికల సమయంలో అప్పగించే హామీలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "అలవాటుగా హామీలు ఇచ్చేవారి మాటలు మోసమే. రేవంత్ రెడ్డి ప్రసంగంలో ఎన్నో హామీలు ఇచ్చారు—ప్రతి మహిళకు 2,500 రూపాయలు, నిరుద్యోగ యువతకు 4,000, రైతులకు 15,000, కాలేజీకి పోయే ఆడపిల్లలకు స్కూటీలు, విద్యార్థులకు ఐదు లక్షల రూపాయల విద్యా కార్డులు. 66 హామీలతో 420 రకాల పనులు చేస్తామన్నారు. కానీ ఎలాంటి అమలు లేకుండా మాటలతో ప్రజలను మోసేవారి మాటలే," అని హర్షం వ్యక్తం చేశారు.బీజేపీ విధానం ఈటల రాజేందర్ అన్నారు, "బీజేపీ ఎల్లప్పుడూ ప్రాక్టికల్గా ఉంటుంది. గాలి మేడలో కట్టే పనులు మాకు కావు. చెప్పినది చేసి చూపిస్తాము. మా విధానం బలమైన, ఫలితాత్మకంగా ఉంటుంది. కంపెనీ ఎదుగుదలకు సహాయ సహకారం ఇస్తాము. కంపెనీ ఎదిగితే, ఆ నీడలో కార్మికులకు మంచి జీవితం ఉంటుంది."ఎన్నికల ప్యానెల్ ఈ ఎన్నికలో బి ఎం ఎస్ ప్యానెల్ లో :ప్రెసిడెంట్ : రఘునందన్ రావు.వర్కింగ్ ప్రెసిడెంట్ : శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రావు. జనరల్ సెక్రటరీ: రామ్మోహన్.వైస్ ప్రెసిడెంట్ : శ్రీనివాస్.అడ్వైసర్: రామలింగారెడ్డి. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు గిరివర్ధన్ రెడ్డి, రావుల శేషగిరి, గరిగే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పీచర గ్రామంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు



**వేలేరు,సెప్టెంబర్21(తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను వేలేరు మండలం పీచర గ్రామంలో మహిళలు ఘనంగా జరుపుకున్నారు.ఎంగిలిపూలతో అలంకరించిన బతుకమ్మలను శివాలయం వద్ద పెద్ద ఎత్తున వుంచి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ పండుగను ఆనందంగా కొనసాగించారు. చిన్నారులు, యువకులు, ఆడపడుచులు, వృద్ధులు అన్ని వర్గాల వారు ఈ వేడుకల్లో పాల్గొని పీచర గ్రామాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.

# బతుకమ్మ పేర్చిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**-నియోజకవర్గ మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ**





**హన్మకొండ,సెప్టెంబర్21(తెలంగాణ ముచ్చట్లు):** హనుమకొండ, కనకదుర్గ కాలనీలోని తన నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని స్వయంగా బతుకమ్మ పేర్చారు. కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మను పేర్చుతూ సాంప్రదాయ గీతాలు పాడి, పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎంపి కావ్య మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. పూలతో నింపిన బతుకమ్మ మన ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలో ప్రకృతి సౌందర్యం ప్రతిఫలిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ పండుగ కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతూ అక్కాచెల్లెళ్ల బంధాలను బలపరుస్తుందని చెప్పారు. బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి, మహిళల ఐక్యతకు, ప్రకృతి పట్ల గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని ఎంపీ పేర్కొన్నారు. సామాజిక ఐక్యత, సౌభ్రాతృత్వానికి ఈ పండుగ వేదికవుతుందని తెలిపారు. ప్రతి ఇంటిలో బతుకమ్మ ఆనందంగా జరగాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అలాగే, బతుకమ్మ ద్వారా తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి భవిష్యత్ తరాలకు చేరేలా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పండుగల ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరింతగా పెరుగుతుందని ఆమె అన్నారు.






# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ: కార్పొరేటర్ బన్నాల గీత

**చిల్కానగర్, సెప్టెంబర్ 21 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ, రాఘవేందర్ నగర్ కాలనీల్లో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి స్థానికులు, మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో హాజరై రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సంప్రదాయ వైభవాన్ని చాటారు.ఈ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ -"తెలంగాణ సంస్కృతికి ప్రతీక, మన ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసే అపురూపమైన పండుగ బతుకమ్మ. తిరొక్క పూలను అందంగా పేర్చి, ఆటపాటలతో సంతోషంగా జరుపుకునే ఈ పండుగలో స్త్రీ శక్తి, సాంప్రదాయ విలువలు ప్రతిఫలిస్తాయి. తెలంగాణ ఆడబిడ్డలంతా ఆనందోత్సాహాలతో బతుకమ్మ వేడుకల్లో భాగస్వాములు కావాలి" అని అన్నారు. అలాగే గీతా ప్రవీణ్ అన్ని తెలంగాణ ప్రజలకు ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సంఘ ప్రతినిధులు, కాలనీ పెద్దలు, యువతతో పాటు అనేక మంది మహిళలు పాల్గొని బతుకమ్మ చుట్టూ వలయం కట్టి పాటలు పాడుతూ ఆనందం పంచుకున్నారు. పిల్లలు కూడా సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకకు ఆకర్షణ చేకూర్చారు.

# తుదివరకు తుమ్మలే- అభివృద్ధే ప్రధానం

- **తుమ్మల రాజకీయ జీవితానికి ప్రజల మనోగతం**
- **సామాజిక వేత్త లోడిగ. వెంకన్నయాదవ్-ఖమ్మం**



**ఖమ్మం బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 21, తెలంగాణ ముచ్చట్లు;** తుమ్మల ఐదు దశాబ్దాల రాజకీయ జీవితాన్ని స్వాగతించారు ఖమ్మం జిల్లా ప్రజలు పాలేరు నుండి పర్ణశాల వరకు తుమ్మల చేసిన అభివృద్ధే దీనికి ప్రధాన కారణం అని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వ వెతిరేకత,నాయకుల సమన్వయ లోపం,అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ప్రజా సేకరణ చేపట్టగా అన్ని అంశాలు ప్రక్కన బెట్టి ప్రముఖంగా తుమ్మలగారి ప్రస్తావన చెప్పటం విశేషం. పార్టీ ఏదైన ప్రభుత్వం పనితీరు ఎలా ఉన్నా తుమ్మలగారి అభివృద్ధి ఈ జిల్లా మరువలేనిది ,విడదీయలేనిది అని అన్నారు. విచిత్రం ఏమిటంటే వయస్సు తో సంభందం లేకుండా జీవించి ఉన్నంత వరకు తుమ్మల ఖమ్మం జిల్లా పజలకు ప్రజాసేవలో ఉండాలని ప్రజలు కోరుకొంటున్నారు. అభివృద్ధి అంటే తుమ్మలతోటే అది సాద్యం అని బలమైన ముద్ర ప్రజల మనస్సులో నాటుకుపోయింది. ఆ ముద్ర ప్రజల గుండెల్లో గూడు కట్టుకుంది. ప్రజల మాటలలో విశ్వాసం మెండుగా కనిపించింది. వారసత్వ రాజకీయం కంటే తుమ్మల శాశ్వత ప్రజానాయకుడిగా జిల్లా ప్రజలు తుమ్మల పై నమ్మకం పెంచుకొన్నారు. తుమ్మలకు ప్రత్యామ్నాయం కూడ ప్రజలు ఊహలోకి కూడ ఊహించటంలేదు దీనికి బలమైన కారణం వారి ఐదు శతాబ్దాలు నిబద్ధతగల మచ్చ లేని రాజకీయ జీవితం జిల్లా కోసం వారు తపించిన తీరు ,రైతాంగ నీటి మట్టి వాసనను ముద్దగా మలిచిన వైనం రైతుల గుండెల్లో తుమ్మల రహదారుల రహదారిని పరిచింది. ఎడారిలో నీటిని పుట్టించి నెర్రెలు చాచిన నేలను నీటితో కాలువలను పారించిన తీరు రైతు కళ్ళల్లోకి నీటి ధారను నింపింది. ఆ ఆనందమే ప్రజాఅభిప్రాయ సేకరణలో తుమ్మలపై అభిమానం కట్టలు తెంచుకొని మాట్లాడేలా చేసింది. అభిమానం, గుండెల్లో గూటుకట్టుకొన్న తీరు బైటపడింది. ఇంతటి అభిమానానికి,ఆదరణకు చివరకు జీవించి ఉన్నంత కాలం తుమ్మల ఖమ్మం జిల్లా రాజకీయాలలో ప్రజా ప్రతినిధిగా ,ప్రజా సేవకుడిగా తుది శ్వాస వరకు ఉండాలని ప్రజలు కోరుకోవడానికి జిల్లా ప్రజలకు బలమైన కారణమే ఉంది. రాజకీయ ప్రభావితం యన్ టి ఆర్ అయినప్పటికీ చంద్రబాబు నాయుడు విజన్ తుమ్మల రాజకీయ జీవితాన్ని ఎంతగానో ప్రభావితం చేసింది. తుమ్మల అభివృద్ధి చంద్రబాబు నోట ఖమ్మం బహిరంగ సభలో చెప్పడం తెలుగు దేశం శ్రేణులను తుమ్మలపై అభిమానం పెంచుకొనేలా చేసింది.ఇది ఒక కారణమైతే తుమ్మల సుదీర్ఘ కాలం తెలుగు దేశం లో పనిచేయడం వలన తెలుగుదేశం అభిమానులు తుమ్మల నుండి ఆ బందాన్ని తెంచుకోలేక పోతున్నారు. వారు ఏపార్టిలో ఉన్నా రాజకీయాలకు అతీతంగా తుమ్మలగారు మావాడు అనే భావనతో ఇప్పటి కి ఉండటం ఇది తుమ్మల అదృష్టం గాభావించవచ్చు. రాజకీయ జీవితంలో ఇదిఒక కోణం అయితే మరొక కోణం అభివృద్ధి సత్తుపల్లి నుండి పాలేరు వరకు, పాలేరు నుండి పర్ణశాల వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నలు దిక్కులా తుమ్మల కాలుమోపని నేల లేదు. కాలానుగుణంగా చేయని అభివృద్ధి లేదు. దాహం తీరడానికి బోరింగ్ పంపులనుండి ఓవర్ హెడ్ ట్యాంకులవరకు ప్రజల గొంతు తడపటానికి తుమ్మల తపించిని తీరు మరవలేరు. అనేక పథకాలు ప్రజల చెంతకు చేర్చిన భగీరథుడు మన తుమ్మల అనే అభిప్రాయం కలిగి ఉన్నారు ప్రజలు. అంతే కాదు మట్టి రోడ్డు నుండి తారు రోడ్డు వరకు డొంక రోడ్డులో పొలాకు హైవేలో తిరుగుతున్న తీరు ప్రజలకు కళ్ళకు కనిపిస్తుంది.నక్సలైట్ ప్రభావిత ప్రాంతం ఇల్లందు,గుండాల వరకు రోడ్డు వేసిన రాజకీయ నాయకుడు తుమ్మలగారు.అంతే కాదు ఖమ్మం జిల్లా సుదీర్ఘ మార్గంలో చర్ల ,వెంకటాపురం, పేరూరు,ఛత్తీస్ గడ్ వరకు కారడవులను చీల్చుకుంటూ రహదారుల నిర్మాణం తుమ్మల ఆలోచనకు దర్పణం. భద్రాచలం ముంపు నుండి కరకట్టతో ప్రాణం పోసిన ధన్యజీవి తుమ్మల.

చెంతనే చెరువు ఉన్న చింతతప్పని పాలేరు ప్రజలకు భక్తరామదాసుకు రూపకల్పన చేసి ఎడారిలో ఉన్నటువంటి తిరుమనాయపాలెం మండలం లో రోహిణి కార్తెలో చెరువు లు నింపిన అపర భగీరదుడు తుమ్మల. అంతటితో ఆగకుండా సీతారామ ప్రాజెక్టు ద్వారా పాలేరు ప్రజల పాదాలు కడుగుతా ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పది లక్షల ఎకరాలకు నీరందించి ఖమ్మం జిల్లా రైతాంగం కళ్ళలో ఆనందం చూడటమే నా జీవిత ఆశయం అని ఆదిశగా పావలు కదిపి దశలవరిగా నీటిని పరవళ్ళు తొక్కించి పొలాలకు నీటిని తరలిస్తున్న తీరు ప్రజల ఆనందం కళ్ళారా చూస్తున్నాము. ఇది రానున్న రెండు ఏళ్ళలో పూర్తి దశకు చేరుకొంటుంది . తుమ్మల జీవిత ఆశయం నెరవేరుతుంది అని ప్రజలు రైతులు ప్రగాఢ విశ్వాసంతో ఉన్నారు.

పాలేరు లో చేసిన ప్రయత్నం మరోసారి ఖమ్మం నియోజకవర్గం రఘునాధపాలెం మండలం లో రూపకల్పన చేసి సుమారు 32 చెరువులు నింపే కార్యక్రమం నకు శ్రీకారం చుట్టి సఫలీకృతం అయి తన నియోజకవర్గ ప్రజల కళ్ళలో ఆనందం నిండేలా చేశారు.ఇది ఏరాజకీయ నాయకుడు చేయని భగీరథ ప్రయత్నం అందుకే తుమ్మల అపర భగీరథుడనే నామకరణం సొంతం చేసుకొన్నారు.

ఖమ్మం పట్టణ రోడ్ల విస్తీర్ణము, మహానగరం దిశగా పట్టణ సందరీకరణ కొరకు ఖమ్మంలో అభివృద్ధి పనులు నడుస్తున్నాయి. మున్నేరు, మెడికల్ కాలేజ్,జిల్లా కేంద్ర ఆసుపత్రిలో మెరుగైన సేవల కొరకు కృషి, ఇంటి గ్రేట్ పాఠశాల, స్వామి నారాయణ విద్యా సంస్థలు , తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్యాత్మిక కేంద్రం,ఖమ్మం పట్టణం చుట్టు రింగురోడ్డు వలయం రానున్న వందేళ్ళ ప్రజాఅవసరాలు తీర్చే విధంగా దూరదృష్టితో తుమ్మల దార్శికతకు దర్పణం. అందుకే కాబోలు జిల్లా ప్రజలు తుమ్మల నిండు నూరేళ్లు బ్రతకాలి అని జీవితకాలం తుమ్మల ప్రజాసేవకుడని రాజకీయాలకు అతీతంగా ప్రజలు కోరుకొంటున్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రా... ...న పత్రిక





# తెలంగాణలో బతుకమ్మ సంబరాలు






వారి స్వగ్రామం
తాటికాయలలో బతుకమ్మతో...
తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక అధినేత్రి
**బొల్లెపాక అమూల్య**


ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామంలో


బతుకమ్మతో చిన్నారి యుక్త


హన్మకొండ పరిమళ కాలనీలో ...


నాయుడు పెట్రోల్ పంప్ వరంగల్


హన్మకొండ జిల్లా తాటికాయల గ్రామంలో
బతుకమ్మను తీసుకెళ్తున్న తనుశ్రీ,అమూల్య,జెస్సి


చిల్పూర్ మండలం వంగాలపల్లి
గ్రామంలో బతుకమ్మతో చిన్నారి


వెంకటాపురం


స్టేషన్ ఘనపూర్


వరంగల్ శివ నగర్ లో ..


మల్లక్ పెల్లి


చిల్పూర్ మండలం, లింగంపెల్లిv


హన్మకొండ, సమ్మయ్య నగర్.

# కార్బన్ ఉద్గారాలు పర్యావరణ ముప్పు

బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తులు, సహజ వాయువు లాంటి ఘన, ద్రవ, వాయు శిలాజ ఇంధనాలను విచక్షణారహితంగా ఉపయోగించినపుడు పర్యావరణంలోకి ప్రమాదకర కార్బన్ ఉద్గారాల రూపంలో గ్రీన్‌హౌజ్ వాయువులు వెలువడతాయి. గ్రీన్‌హౌజ్ వాయువుల ఫలితంగా భూతాపం పెరుగుతుంది. గత ఒకటిన్నర శతాబ్దాల్లో వాతావరణ సగటు ఉష్ణోగ్రతలు దాదాపు 2.12 డిగ్రీల ఫారన్‌హీట్ పెరగడం గమనించామని ఐరాస పేర్కొంటున్నది. భూతాపం పెరగడంతో వాతావరణ ప్రతికూల మార్పులు చోటు చేసుకొని ఆహార అభద్రత, కరువులు, వరదలు, అకాలవర్షాలతో పాటు జీవకోటి మనుగడ ప్రశ్నార్థకం అవుతున్నాయి. వాతావరణ ప్రతికూల మార్పులకు హేతువుగా మారిన శిలాజ ఇంధనాల కార్బన్ ఉద్గారాలను తక్షణమే తగ్గించే విధంగా ప్రయత్నాలు ప్రారంభం కావాలని కెనడా పర్యావరణ వేత్త "కెన్ వాలేస్" హెచ్చరిస్తూ, కనీసం ఏడాదికి ఒక రోజు అందరం విధిగా శిలాజ ఇంధనాలను వాడకుండా, శక్తిని ఆదా చేయడం కొనసాగించాలని 2008లో తీర్మానించి ప్రతి ఏట 21 సెప్టెంబర్ రోజున "జీరో ఎమిషన్ డే" లేదా "ఉద్గార రహిత దినం" పాటించాలని పిలుపును ఇచ్చారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా 3.6 బిలియన్ల ప్రజలు ప్రతికూల వాతావరణ మార్పుల విష వలయంలో చిక్కుకున్నట్లు అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. వాతావరణ మార్పుల విషమ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సాలీనా 2.5 లక్షల అమాయక ప్రజలు ఆకలి చావులు, కరువు కాటకాలు, రోగాలు, పోషకాహార లోపాలు లాంటి కారణాలతో ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నట్లు గమనించాలి. నాటి నుంచి ప్రారంభమైన జీరో ఉద్గార దినం వేదికగా శిలాజ ఇంధనాల వాడకాన్ని క్రమంగా తగ్గిస్తూ, పునరుత్పాదక శక్తి వనరులను ఆశ్రయించాల్సి ఉన్నది. నేటికీ మన దైనందిన జీవితంలో 80 శాతం వరకు శిలాజ ఇంధనాలను వాడడం జరుగుతున్నది. శిలాజ ఇంధనాలను వాడినపుడు కార్బన్ ఉద్గారాలు గాలిలో పెరగడం, గాలి కాలుష్యం కావడం, భూతాపం పెరగడం, ఓజోన్ పొర పలుచబడడం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం, ఆమ్ల వర్షాలు కురవడం, కాంతి రసాయన పొర ఏర్పడడం, జల కాలుష్యం జరగడం. కరువు కాటకాలు పెరగడం, అకాల వర్షాలు కురవడం, ప్రతికూల వాతావరణ మార్పులు చోటు చేసుకోవడం లాంటి అనర్థాలు జరుగుతున్నాయి. ప్రమాదకర వాతావరణ మార్పులకు కారణం అవుతున్న శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ తరగని సాంప్రదాయేతర శక్తి వనరులను ఒడిసి పట్టాల్సి ఉన్నది. 21 సెప్టెంబర్ రోజున "జీరో ఎమిషన్ డే" సందర్భంగా మోటార్లు వాహనాలకు బదులుగా పర్యావరణహిత సైక్లింగ్, తమ వాహనాలకు బదులుగా ప్రజా రవాణాను వినియోగించుకొని కార్యాలయాలకు వెళ్లడం, విద్యుత్తు వాడకాన్ని పూర్తిగా తగ్గించడం లేదా ఆదా చేయడం, క్యాండిల్ లైట్ డిన్నర్లు చేయడం, హరిత రక్షణ చేయడం, గృహోపకరణ ఎలక్ట్రానిక్ ఉపకరణాల వాడకానికి సెలవు ఇవ్వడం, విద్యుత్తును ఆదా చేయడం, శిలాజ ఇంధనాల వాడకాన్నికి ఒక రోజు సెలవు ఇవ్వడం, శక్తి వనరుల పట్ల అవగాహన కల్పించడం లాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఉత్తమం. శిలాజ ఇంధనాలు వాడడం వల్ల కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సీసం, పాదరసం, నైట్రోజన్ ఆక్సైడ్‌లు లాంటి ప్రమాదకర వాయువులు పెరుగుతాయి. ఇదే క్రమంలో శిలాజ ఇంధనాలను విచక్షణారహితంగా వాడడం వల్ల రేపటి తరానికి భూమి నివాసయోగ్యతతో కోల్పోతుంది, ప్రజారోగ్యం పడకేస్తుందని గమనించాలి. శక్తిని ఆదా చేయడం అంటే శక్తిని ఉత్పత్తి చేసినట్లుగానే భావించాలి. వ్యక్తులు, పౌర సమాజం, ప్రభుత్వాలు, సంస్థలు సమన్వయంతో కార్బన్ ఉద్గారాలకు మంగళం పాడడం నేటి నుంచే ప్రారంభం కావాలి. చిన్న చిన్న జాగ్రత్తలతో పెద్ద పెద్ద ప్రయోజనాలకు నాంది పలకాలి. కనీసం 2050 నాటికి పర్యావరణ సమతుల్యతను తిరిగి పునర్‌ప్రతిష్ట చేయాలి. సౌరశక్తి, పవనశక్తి, అలల శక్తి, జియాథర్మల్ శక్తి, బయోమాస్, హైడల్ ఎనర్జీ లాంటి సాంప్రదాయేతర తరగని పునరుత్పాదక శక్తి వనరులను విరివిగా వాడుతూ కార్బన్ ఉద్గారాలను తగ్గించాలి. చేతులు కాలక ముందే ఆకులు సిద్ధం చేసుకుందాం. మనం కూర్చున్నా కొమ్మనే మనం నరుక్కోవద్దు. భవిష్యత్తు తరాల మనుగడకు పునాదులు వేయవద్దు. శిలాజ ఇంధనాలను వాడుతూ వాతావరణ ప్రతికూల మార్పులకు ఆజ్యం పోయవద్దు.





## బీజేపీ సేవా పక్షం ఘనంగా 'నమో యువ 3కె రన్' నిర్వహణ



**ట్యాంక్ బండ్, సెప్టెంబర్ 21(తెలంగాణ ముచ్చట్లు)** : బీజేపీ కేంద్ర కమిటీ పిలుపున మేరుగా దేశాన్ని డ్రగ్‌ల నుండి విముక్తం చేయాలని లక్ష్యంగా, ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్‌లో 'నమో యువ 3కె రన్' ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "దేశంలోని యువత ఆన్లైన్ గేమ్‌లలో భారీ మొత్తాలను నష్టం చేసుకోవడం వల్ల, కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఆన్లైన్ గేమ్‌ల నియంత్రణ కోసం చరిత్రాత్మక నిర్ణయం తీసుకోబడింది. పెద్ద విశ్వవిద్యాలయాలు, పేరున్న విద్యాసంస్థలు కూడా డ్రగ్స్, మత్తుమందుల కోసం నిలయంగా మారకూడదు. యువత, విద్యార్థులు చెడిపోవకుండా, వారిని చైతన్య పరచడం ముఖ్య లక్ష్యం. ఈ 'నమో యువ 3కె రన్' ద్వారా కూడా అదే సందేశాన్ని దేశానికి ప్రసారం చేస్తున్నాం."ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మల్కా కొమురయ్య,అంజిరెడ్డి, రాష్ట్ర నాయకులు, యువ నాయకులు, విద్యార్థులు, నేరుగా హాజరైన యువతతో పాటు సామాజిక కార్యకర్తలు పాల్గొని, 3 కె రన్ యొక్క ఉత్సాహాన్ని మరింత పెంచారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు డ్రగ్‌ల ప్రభావం, ఆన్లైన్ గేమింగ్ సమస్యలపై అవగాహన పొందడంతో పాటు, యువతకు సానుకూల మార్గదర్శనం అవసరమని గుర్తించారు.ఈ 3కె రన్ ద్వారా బీజేపీ సేవా పక్షం సమాజానికి, ముఖ్యంగా యువతకు మంచి మార్గదర్శకత్వం అందించాలన్న దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేసింది.

## పూల పండుగతో తెలంగాణ ఆడబిడ్డల బతుకమ్మ ఉత్సవం





ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్,సెప్టెంబర్21(తెలంగాణ ముచ్చట్లు):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని పలివేల్పుల గ్రామ పోచమ్మ తల్లి దేవాలయం సమీపంలో ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సవం ఘనంగా నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు మహిళలతో కలిసి కోలాటాలు వేశారు, బతుకమ్మ ఆడి పాడుతూ సాంస్కృతిక ఆనందాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక. మహిళల ఆరాధనతో, ప్రకృతిని సజీవంగా నిలబెట్టే ఈ పూల పండగ మన అందరికీ గర్వకారణం. ఈ ఆనందోత్సవం ప్రతి ఇంటిలో సుఖశాంతులు, ఐక్యతను నింపాలి" అని చెప్పారు. అతను ఇంకా చెప్పారు, "పూల పండుగలో ప్రకృతి సౌందర్యం, మాతృత్వం, సాంస్కృతిక సంప్రదాయాలు సమ్మిళితం అవుతాయి. తెలంగాణ ఆడబిడ్డల సృజనాత్మకత, ఐక్యత, భక్తి భావన బతుకమ్మలో ప్రతిబింబిస్తుంది. ఈ ఉత్సవాలు తరతరాలకు మన సంస్కృతి, సంప్రదాయాన్ని అందించాలి."ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఎనుమాముల మార్కెట్ కమిటీ డైరెక్టర్ రైతు రాజు, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్, బిజిలి సంపత్, బైరిలింగమూర్తి, యూత్ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ అప్పారావు 163 వ జయంతి



**ఏ ఎస్ రావు నగర్, సెప్టెంబర్ 21(తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం పూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ సంఘసంస్కర్త, రచయిత గురజాడ అప్పారావు 163వ జయంతి కార్యక్రమం ఆదివారం ఉదయం 11 గంటలకు కమలానగర్ ఆఫీసులో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గోడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమం ప్రారంభంలోనే స్ఫూర్తి గ్రూప్ నాయకులు కృష్ణమాచార్యులు గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు. కృష్ణమాచార్యులు ప్రసంగంలో చెప్పినట్లు, గురజాడ అప్పారావు సమాజంలో ఎదుర్కొంటున్న అనేక సామాజిక సమస్యలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి, తన రచనల ద్వారా మానవతా గుణాలను, సమాజ సవాళ్లను ప్రతిబింబించారు. అతిథులు గురజాడ అప్పారావు బాల్య వివాహాలు, కన్యాశుల్కం, మరియు చిన్న వయసులో భార్య చనిపోయే సందర్భాల వంటి సమస్యలను గమనించి, చిన్న వయసులోనే యువతులు సామాజిక అడ్డంకులకు లోనయ్యే పరిస్థితిని ఎదుర్కొన్నట్లు వివరించారు. ఈ నేపథ్యాన్ని కేంద్రంగా ఉంచి రచించిన నాటకం 'కన్యాశుల్కం' సమాజంలో ఎంతో ప్రసిద్ధి సాధించింది. అలాగే, అతని దేశభక్తి గీతాలు నేటికీ ప్రజల మనసులపై ప్రభావం చూపుతూనే ఉన్నాయి .ఈ కార్యక్రమంలో ఏం భాస్కర్ రావు, శివన్నారాయణ, శివరామకృష్ణ, గోడుగు యాదగిరిరావు ప్రసంగాలు చేశారు. ముఖ్యంగా శివ నారాయణ గురజాడ అప్పారావు రాసిన దేశభక్తి గీతాన్ని అద్భుతంగా పాడి వినిపించి, అభిమానులను ముగ్ధించుకున్నారు. జయరాజు గురజాడ అప్పారావు పోరాటాలు, సామాజిక సమస్యలకు ఆయన రాసిన పరిష్కార సారాంశాలను వివరించారు, అలాగే 'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ' రచన సారాంశాన్ని కూడా ప్రజలకు వివరించారు.కార్యక్రమం ముగింపులో సభ్యులందరూ గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు. ఈ వేడుకలో జె. చంద్రశేఖర్, శ్రీనివాసరావు, ఎన్. శ్రీనివాస్, ఉన్నికిష్టన్, జయరాజ్, శివరామకృష్ణ, ఎం. భాస్కర్ రావు తదితరులు పాల్గొని ఘనంగా జయంతిని వేడుకగా మార్చారు.ఈ కార్యక్రమం ద్వారా పాఠకులు, యువతలు మరియు స్థానిక ప్రజలు గురజాడ అప్పారావు రచనలు, సమాజ సేవా చైతన్యం మరియు దేశభక్తిని మరింత బలంగా గుర్తు చేసుకునే అవకాశం పొందారు.

## ఐటి స్థాయికి తెలుగు సినిమా..



హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ ఫిలిం హబ్ చేస్తామని ప్రభుత్వం ప్రకటనలి స్తోంది. లక్ష్యం మంచిదే ఆశించదగిందే కానీ కేవలం సినిమాలకు సినిమా వాళ్లకు అవార్డులు ఇవ్వడం, షూటింగులకు అనుమతులు, టికెట్ రేట్స్ పెంచుకోవడానికి ఫిలిం షోల సంఖ్య పెంచుకోవడానికి అనుమతులు ఇవ్వడం ద్వారా మాత్రమే ఫిలిం హబ్ ఏర్పడదు. సినిమాల అనుమతుల కోసం ప్రభుత్వం పక్షాన ఒక వెబ్ సైట్ ఏర్పాటు చేయడంతో హబ్ దానంతట అదే ఏర్పడదు. అసలు సినిమా హబ్ అంటే ఏమిటి, మౌలికంగా దానికి కావలసిన వసతులు సౌకర్యాలు నిర్మాణాలు ఇవన్నీ అనేకం ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగానే హైద రాబాద్‌ని ఫిలిం హబ్‌గా చేసే ఆసక్తి వుంటే, దీక్షతో చేయగలిగితే నగరం సాంస్కృతికంగానూ, వ్యాపారపరంగానూ గొప్పగా ఎదుగుతుంది. ఫలితంగా కేవలం సినిమా రంగం ఎదగడమే కాదు ఉపాధి, పర్యాటక, హాస్పిటాలిటీ రంగాలు విపరీతంగా ఎదిగే అవకాశం ఉంది. ఫిలిం హబ్ భౌతిక లేదా ఆర్థిక క్లస్టర్‌గా, ఫిల్మ్ ప్రొడక్షన్, సంబంధిత కార్యకలాపాలకు కేంద్రంగా ఎమర్జ్ అయి హైదరాబాద్ మంచి సినీరంగ వేదికగా మారే అవకాశం ఉంది. తెలంగాణా ఫిలిం సెంటర్‌గా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రూపుదిద్దుకుంటుంది. నిజానికి సమాజంలో సినిమా ఇవ్వాళ కేవలం వినోదం మాత్రమే కాదు. ఒక సాంస్కృతిక ప్రకటన, ఒక పరిశ్రమ, ఒక ఉపాధి మార్గం కూడా. కళాకారులకే కాదు, సాంకేతిక నిపుణులకు సినీ కార్మికులకు గొప్ప గొప్ప అవకాశాల్ని అందించే వేదిక. అలాంటి ప్రభావవంతమైన సినిమా రంగాన్ని సంపూర్ణంగా సమగ్రంగా ఒకచోట కేంద్రీ కరించి అభివృద్ధి చేస్తే ఏర్పడేదే 'సినిమా హబ్' లేదా సినిమా కేంద్రం. అట్ల అని 'సినిమా హబ్' అనేది మామూలు అంశం కాదు అది సినిమాకు సంబధించిన సంపూర్ణ ఇంద్ర ధనస్సు. సినిమా నిర్మాణం, ప్రదర్శన, శిక్షణ, పరిశోధన, వ్యాపార వ్యవహారాలు అన్నీ కలసి ఒకే చోట ఉండే ఒక సమగ్రమైన కేంద్రం. అది కేవలం సినిమాలు చూసే స్థలం టాకీస్ లాంటిది కాదు, సినిమా తీయడం, నిర్మాణం నేర్చుకోవడం, నిలుపుకోవడం, పంచు కోవడం, మార్కెట్ చేయడం వంటి అన్ని కార్యక్రమాలు జరిగే వేదిక. అన్నీ సమగ్రంగా జరగాల్సిన కేంద్రం. వాస్తవంగా సినిమా హబ్‌ని సినిమా రంగానికి ఒక నాడీ కేంద్రంగా భావించాలి. అలా సినిమా నాడీ కేంద్రంగా వుండే హబ్‌లో ఉండాల్సిన భౌతిక వసతుల గురించి పరిశీలిస్తే ఆధునిక సాంకేతికతతో కూడిన సినిమా ప్రదర్శనశాలలు (మినీ థియేటర్లు, మల్టీప్లెక్స్‌లు) షూటింగ్ ఫ్లోర్లు, స్టూడియోలు, గ్రీన్ స్క్రీన్లు, ఎడిటింగ్ రూములు, డబ్బింగ్ స్టూడియోలు,%పఖీశ/ Aఅఅఎఓఊశీఅ% ల్యాబ్‌లు కావాలి. అంతేకాకుండా ఆధునిక కెమెరాలు, లైటింగ్, షూటింగ్ సామగ్రి, ఎడిటింగ్, సౌండ్ మిక్సింగ్, కలర్ గ్రేడిరగ్ సాఫ్ట్‌వేర్, డిజిటల్ స్టోరేజ్ సదుపాయాలు, వాస్తవిక అనుభవాల కోసం విఆర్/ ఎఆర్ ల్యాబ్‌లు ఇవన్నీ కావాలి. వీటన్నింటినీ ఏర్పాటు చేయడానికి కనీసం పబ్లిక్ ప్రైవేట్ పార్టిసిపేషన్ లోనయినా సాంకేతిక వసతులు ఏర్పాటు కావాలి. ఫలితంగా ప్రపంచ సినిమా సాంకేతిక అవసరాల కోసం హైదరాబాద్ వైపు చూస్తుంది. ఇట్లా భౌతిక వసతులతో పాటు మానవ వనరులు కూడా రూపొందాలి. అంటే శిక్షణ కేంద్రాలు, వర్క్ షాపులు కావాలి. నిజానికి సృజన మానవ అంతరంగంలోంచి ఉప్పెనలా ఎగిసి వస్తుంది. దానికి ప్రత్యేకించి శిక్షణ ఉండదు. అవసరం లేదు కానీ సినిమా సృజన నిర్మాణానికి, నిర్మాణ రీతులకు శిక్షణ ఖచ్చితంగా అవసరం. ఉప్పొంగే కవితా భావనకు శిక్షణ అవసరం లేదు. ఉండదు కూడా, కానీ కవితా రూప నిర్మాణానికి అధ్యయనం, శిక్షణ ఖచ్చితంగా అవసరమ వుతాయి. అట్లే సినిమా లాంటి ఆధునిక కళ సాంకేతికత తోడుగా ఆవిష్కృతమైన సందర్భంలో శిక్షణ అవసరం వుంది. 1950ల్లోనే నెహ్రూ ఆధ్వర్యంలో పూనాలో ఏర్పాటయినట్టుగా ఫిల్మ్ ఇన్స్టిట్యూట్, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, బాలల కోసం చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ, ఫిల్మ్ ఆర్కైవ్స్, అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల నిర్వహణలకు హైదరాబాద్ ఫిలిం హబ్ వేదిక కావాల్సి ఉంటుంది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# ఖుషి' తర్వాత మళ్ళీ 'ఓజీ'కే అంటున్న పవర్ స్టార్

ఈ సినిమాను ఇంత ప్రేమిస్తానని తనకు తెలియదని అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ అన్నారు. ఆయన కథానాయకుడిగా సుజీత్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఓజీ'. డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మించారు. ప్రియాంక మోహన్ కథానాయిక. ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా నటించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ ఈనెల 25న థియేటర్లలోకి రానుంది. ఆదివారం హైదరాబాద్‌లో 'ఓజీ కన్సర్ట్' నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. "సుజీత్ చెప్పేది తక్కువ. కానీ, సినిమా తీసేటప్పుడు మామూలుగా ఉండదు. ఈ సినిమాకు ఎక్కువ క్రెడిట్ అతడికే దక్కుతుంది. సుజీత్ విజన్‌ను తెరపై అద్భుతంగా ఆవిష్కరించిన మరో వ్యక్తి తమన్. ఈ ఇద్దరూ ఒక ట్రిప్‌లో మూవీ చేశారు. అందులోని నన్నూ లాగారు. ఈ మూవీ చేస్తున్నప్పుడు నేను ఒక డిప్యూటీ సీఎం అన్న సంగతి మర్చిపోయా. ఒక డిప్యూటీ సీఎం కత్తి పట్టుకుని వస్తే ఊరుకుంటారా? 'ఖుషీ'లో ఈ ఖటానాను ప్రాక్టీస్ చేశా. దీని చుట్టూ కథ అల్లి సినిమాను రంజింపజేసేలా తీశారు. ఇందులో ప్రియాంక అరుళ్ మోహన్‌తో మంచి లవ్‌స్టోరీ తీశారు. ఒక సినిమా కోసం ఇంతమంది ఎదురు చూస్తున్నారు. నేను 'ఖుషీ' అప్పుడు ఈ జోష్ చూశా" "పాలిటిక్స్ వెళ్లినా మీరు నన్ను వదల్లేదు. నేను ఇలా పోరాటం చేస్తున్నానంటే అందుకు కారణం మీరే. సినిమా చేసేటప్పుడు అది తప్ప నాకు వేరే ఆలోచన ఉండదు. సుజీత్ నాకు జపనీస్ నేర్పించాడు. ఇలాంటి దర్శకత్వ టీమ్ నేను 'జానీ' చేసినప్పుడు ఉంటే రాజకీయాల్లో వచ్చే వాడిని కాదు. తెలుగు వాడంటే ఆకాశం ఉరుముతోంది. అన్నింటినీ అధిగమించి ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. శ్రియారెడ్డి, ఇమ్రాన్ హష్మి అద్భుతంగా నటించారు. భవిష్యత్‌లో ఏదైనా ప్రాజెక్ట్ చేస్తే, శ్రియారెడ్డితో మళ్లీ కలిసి నటిస్తా" అని పవన్‌కల్యాణ్ అన్నారు. ఈవెంట్ మొదలైన దగ్గరి నుంచి ఎల్బీస్టేడియం పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అయినా లెక్క చేయకుండా అభిమానులను అలరించేందుకు పవన్‌కల్యాణ్, సహా చిత్ర బృందం మొత్తం వర్షంలోనే తడుస్తూ ప్రసంగించారు. "వర్షం మనల్ని ఆపుద్దా.. ఏది మనల్ని ఆపింది ఇప్పటి వరకు. ఓటమి మనల్ని ఆపలేదు.. వర్షం కూడా ఆపలేదు" అంటూ భారీగా తరలివచ్చిన అభిమానుల్లో పవన్ ఉత్సాహం నింపారు.



# మాఫియా నేపథ్యంలో 'బాలయ్య' సినిమా

బాలయ్య బాబు ప్రస్తుతం వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ వంటి చిత్రాలతో వరుస హిట్లు అందుకుని ఫుల్ ఫామ్ లో ఉన్నారు. ప్రస్తుతం బోయపాటి శ్రీనుతో 'అఖండ2' సినిమా చేస్తున్నాడు. అలాగే, గోపీచంద్ మలినేని, బాలయ్య తో మరో మూవీ చేస్తున్నాడు. గోపీచంద్ మలినేని ఈ చిత్రానికి సంబంధించిన మొత్తం స్క్రిప్ట్ ను పూర్తి చేసాడు. కాగా సెకండ్ హాఫ్ లో ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్ తో పాటు ఫుల్ ఎమోషనల్ సీక్వెన్సెస్ ఉంటాయని.. అందుకు తగ్గట్టు.. సెకండ్ హాఫ్ లో బాలయ్య పాత్ర పై ఓ ఫ్లాష్ బ్యాక్ ను ప్లాన్ చేశారట.

ఈ ఫ్లాష్‌బ్యాక్ లో బాలయ్య పాత్ర మాఫియా నేపథ్యంలో ఉంటుందని తెలుస్తోంది. కాగా వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు దీనిని నిర్మించనున్నారు. ఈ సినిమా గురించి గోపీచంద్ మలినేని ఎక్స్ వేదికగా ఆ మధ్య స్పందిస్తూ.. "గాడ్ ఆఫ్ మాసెస్ ఈజ్ బ్యాక్.. ఈసారి మా గర్జన మరింత గట్టిగా ఉండనుంది. బాలకృష్ణతో కలిసి మరోసారి వర్క్ చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఇది చరిత్రలో నిలిచిపోయే చిత్రం కానుంది" అని తన పోస్ట్ లో పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ నటించనున్న 111 ప్రాజెక్ట్ ఇది.

# మారుతి కథతో సాయి తేజ్ సినిమా !



కమర్షియల్ డైరెక్టర్ మారుతి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో ఓ భారీ పాన్ ఇండియా సినిమాని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా పీపుల్స్ మీడియా సంస్థలో రాబోతుంది. అయితే, ఒకపక్క రాజా సాబ్ సినిమా చేస్తున్న మారుతి, ఇదే బ్యానర్ లో తన కథతో ఓ సినిమా చేయబోతున్నారు. ఈ సినిమాకు దర్శకుడు టైగర్ నాగేశ్వరరావు ఫేమ్ వంశీకృష్ణ. సాయి దుర్గా తేజ్ హీరో. డార్లింగ్ స్వామి మాటలు అందిస్తున్నారు ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే ఫైనల్ అయిందని తెలుస్తోంది. మొత్తానికి రాజాసాబ్ సినిమా తరువాత దర్శకుడు మారుతి చిన్న, మీడియం సినిమాలు చేసే అవకాశం తక్కువ వుంది.

అందువల్ల వేరే సినిమాలకు కథలు అందిస్తున్నారు. రాజా సాబ్ సినిమా విషయానికి వస్తే.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా త్వరలో హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం.. ఐదు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మొత్తమ్మీద మారుతి ఈ ప్రాజెక్ట్ కోసం అద్భుతమైన ఎలిమెంట్స్ ను సిద్ధం చేశాడట. అన్నట్టు ప్రభాస్ కి పూర్తిగా ఇది కొత్త జోనర్ అవుతుందట. కాగా ప్రభాస్ తో మారుతి సినిమా చేస్తే.. ఇక మారుతి రేంజ్ మారి పోయినట్టే.

# సూపర్ స్టార్ కి మరో ప్రతిష్టాత్మక అవార్డు!

మలయాళ సూపర్ స్టార్ హీరో మోహన్ లాల్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఆయన నటనకు తెలుగు ప్రేక్షకులు కూడా ఫిదా అయ్యారు. అయితే, తాజాగా మోహన్ లాల్ కి అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించడం విశేషం. మోహన్ లాల్ సినీ రంగానికి చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ అవార్డును ప్రకటించింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. మోహన్ లాల్ 2023 సంవత్సరానికి గానూ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోబోతున్నారు.




నటుడు, దర్శకుడు, నిర్మాతగా భారతీయ చలన చిత్రరంగానికి ఆదర్శవంతమైన సేవలను మోహన్ లాల్ అందించారని, అందుకే ఆయనకు ఈ అవార్డు అందుకునే సంపూర్ణ అర్హత ఉందని నెటిజన్లు కూడా పోస్ట్ లు పెడుతున్నారు. మొత్తానికి మోహన్‌లాల్ అద్భుత ప్రతిభ, పట్టుదలకు ఈ అవార్డు వచ్చింది. సెప్టెంబరు 23న జరిగే 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో మోహన్‌లాల్ ఈ అవార్డును అందుకుంటారు.



# బన్నీ సినిమాపై క్రేజీ న్యూస్ !

'ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ' సినిమా అప్ డేట్ కోసం బన్నీ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఐతే, తాజాగా ఈ సినిమాకు సంబంధించి మరో క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. ఈ సినిమాలోని ఓ స్పెషల్ యాక్షన్ సీక్వెన్స్ కోసం బన్నీ కొత్త గెటప్ ట్రై చేస్తోందని తెలుస్తోంది. ఈ సీక్వెన్స్ లో అల్లు అర్జున్ గెటప్ అండ్ సెటప్ చాలా థ్రిల్లింగ్ గా ఉంటుందని తెలుస్తోంది. పైగా ఈ సీక్వెన్స్ ఈ సినిమా మొత్తానికే మెయిన్ హైలెట్ గా నిలిచిపోతుందని తెలుస్తోంది.

కాగా ఈ సినిమాలో దీపికా పడుకోణె ప్లేస్ లో మరో స్టార్ హీరోయిన్ కోసం చూస్తోంది టీమ్. ఇక బన్నీ కోసం అట్లీ ఓ పవర్ ఫుల్ స్క్రిప్ట్ ను పూర్తి చేశాడని తెలుస్తోంది. మాఫియా బ్యాక్ డ్రాప్ లో ఓ డాన్ చుట్టూ ఈ కథా నేపథ్యం సాగుతుందట. అన్నట్టు సన్ పిక్చర్స్ వారు ఈ ప్రాజెక్టును భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాలో నటించనున్న మిగిలిన నటీనటుల గురించి కూడా అప్ డేట్స్ ఇవ్వనున్నారు మేకర్స్.



# 'లెనిన్' కోసం అఖిల్ యాస పై కసరత్తులు !

అక్కినేని యంగ్ హీరో అఖిల్ ప్రస్తుతం తన లెనిన్ చిత్రాన్ని దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి (నందు) డైరెక్షన్ లో చేస్తున్నాడు. ఈ సినిమా టాకీ పార్ట్ 80% పూర్తి అయింది. ఇంకా క్లైమాక్స్ షూట్ చేయాల్సి ఉంది. ప్రస్తుతం టీమ్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను శరవేగంగా పూర్తి చేసే పనిలో ఉంది. ఇందులో భాగంగా అఖిల్ వచ్చే వారం నుంచి డబ్బింగ్ చెప్పనున్నాడని తెలుస్తోంది. అన్నట్టు తన పాత్రకు చిత్తూరు యాసలో అఖిల్ డబ్బింగ్ చెప్పనున్నాడు. అందుకోసం అఖిల్ ప్రత్యేకంగా చిత్తూరు యాసను నేర్చుకున్నాడట.

కాగా ఈ సినిమా.. రాయలసీమ బ్యాక్ డ్రాప్ తో చిత్తూరు ప్రాంతం నేపథ్యంలో తెరకెక్కుతుంది. ఇక ఈ సినిమాలో అందాల భామ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్ర యూనిట్ అనుకుంటున్న ప్లాన్ ప్రకారం ఈ చిత్రాన్ని నవంబర్ 14న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా అఖిల్ – శ్రీలీల కలయికలో లవ్ సీన్స్ చాలా బాగుంటాయట. అన్నట్టు ఈ సినిమా పై అఖిల్ చాలా హోప్స్ పెట్టుకున్నాడు.

Printed Published and Owned by RAJESH BOLLEPAKA Printed at Amulya Publications and Printers Graphics.H.No:2-19/1 Thatikayala Dharmasagar, Hanmakonda.506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda 506151 Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710. Contact:9493669669 Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in